RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :206 ఆదివారం , నవంబర్ 16, 2025, పేజీలు -20 వెల :5/-



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం



**తెలంగాణపత్రికప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మిగతా2లో

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

### 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**తెలంగాణపత్రికప్రతినిధి:** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం -మిగతా2లో




## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్**
**సీపీ సజ్జనార్ ఫేస్ బుక్ ఖాతా హ్యాక్**



**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణ హైకోర్టు వెబ్ సైట్ ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్ సైట్ హ్యాకింగ్ పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు? ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్ కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్ సైట్ హ్యాక్ పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని,ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్?లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు మిగతా2లో

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి



-బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
-అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
-కుల రాజకీయాలను తిరస్కరించింది
-సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**తెలంగాణపత్రికప్రతినిధి:** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు



గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. -మిగతా2లో



## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

**బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి**
**మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**తెలంగాణపత్రికప్రతినిధి:** విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు.దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు.గులాబీ మిగతా2లో

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

**సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి**
**బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ**



**తెలంగాణపత్రికప్రతినిధి:** హైదరాబాద్‌లోని సీఐ డీ కార్యాలయంలో సి నీ నటుడు రానా దగ్గు బాటి సిట్ విచార ణకు హాజరయ్యారు. బెట్టి ంగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసిం ది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో మిగతా2లో

## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు



**హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు**
**మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత**

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. → 2లో

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

●పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం ●మొత్తం 9మంది మృత్యువాత

**తెలంగాణపత్రికప్రతినిధి:**జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్ లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవి ంచింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మందుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం -2లో



## 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

- ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు
- ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది
- సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది
- సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్
- ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు

2



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

-మొదటి పేజీ **తరువాయి:** మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

-మొదటి పేజీ **తరువాయి:** డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్? చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్? మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్? సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

-మొదటి పేజీ **తరువాయి:** బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

-మొదటి పేజీ **తరువాయి:** క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## నౌగాం పేలుడు దురదృష్టకరం

**ఫోరెన్సిక్ నిపుణలకు కేసు అప్పగింత**

**జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్**

**తెలంగాణపత్రికప్రతినిధి:** జమ్ము కాశ్మీర్ ఫరీదాబాద్ లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9 మంది దుర్మరణం చెందగా.. 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. నౌగామ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగింది. ఈ ఘటనపై జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ స్పందించారు. ప్రమాదానికి సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ మీడియాతో మాట్లాడుతూ... ' నౌగాం పోలీస్ స్టేషన్ లో పేలుడు సంభవించింది. ఇదొక దురదృష్ట ఘటన. దీనిపై ఎలాంటి ఊహగానాలు చేయవద్దు. నౌగాం పోలీస్ స్టేషన్ ఓపెన్ ఏరియాలో పేలుడు పదార్థాలు ఉంచాము. ప్రొసీజర్ ప్రకారం ఫోరెన్సిక్ నిపుణులకు అప్పగించాము. గత రెండు రోజుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల ప్రొసీజర్ కొనసాగుతోంది. మా పోలీస్ సిబ్బంది శాంపిల్ ప్రాసెసింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు శుక్రవారం రాత్రి 11. 20 గంటలకు యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనపై ఎలాంటి ఊహగణాలు వద్దు. ఇది ఒక దురదృష్టకర సంఘటన మాత్రమే. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు ఎఫ్ఎస్ఎల్ నిపుణులు కూడా ఉన్నారు. 27 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నాము. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము' అని డీజీపీ నలిన్ ప్రభాత్ వెల్లడించారు.

# 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

-మొదటి పేజీ **తరువాయి:** దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%-%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%-%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

-మొదటి పేజీ **తరువాయి:** కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

-మొదటి పేజీ **తరువాయి:** గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ

మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

-మొదటి పేజీ **తరువాయి:** దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ (%దీ=బా%) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

-మొదటి పేజీ **తరువాయి:** బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికి వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఎ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్?ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.ఇదిలా ఉండగా, బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 243 స్థానాల్లో 202 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలవగా, జేడీయూ 85, ఎల్జేపీ (రామ్ విలాస్?) 19, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు దక్కించుకున్నాయి. మహాగఠ్?బంధన్? దారుణంగా నిరాశపరిచింది. ఆర్జేడీ 25, కాంగ్రెస్ 6, సీపీఐ(ఎంఎల్)2, సీపీఐ(ఎం) 1 స్థానాలను గెలుపొందాయి.

## కొత్త చట్టాలపై పోలీసు అధికారులకు ఆన్లైన్ శిక్షణ



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 15

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఇన్స్పెక్టర్లు, ఎస్సైల కోసం ఒక రోజు ఆన్లైన్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. భారతీయ న్యాయ సంహిత-2023 వంటి కొత్త చట్టాల్లో చేర్చిన సెక్షన్లపై అధికారులకు అవగాహన కల్పించారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్, ఏసీపీ రమణబాబు ఈ తరగతులను ప్రారంభించారు.

## టి ఆర్ టి ఎఫ్ చేగుంట మండల కమిటీ ఏకగ్రీవం

మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక నవంబర్ 15




చేగుంట మండల అధ్యక్షులుగా కె. జగన్ లాల్ ఎస్ఏ హిందీ జడ్పీహెచ్ఎస్ కరీంనగర్ మరియు మండల ప్రధాన కార్యదర్శిగా రు దేవరాజ్, ఎస్ జి టి యు పి ఎస్ పులిమామిడి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల టి ఆర్ టి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ అభినందనలు తెలియజేశారు. ప్రణీద్ కుమార్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడుస్తుంది. ఉపాధ్యాయ మిత్రులంతా టి ఆర్ టి ఎఫ్ ను అందరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన మండల కమిటీ సంఘ కార్యక్రమాలను ఉపాధ్యాయులకు చేరవేస్తూ, వారికి చేరువ కావాలని సూచించారు.నూతన కమిటీ మాట్లాడుతూ మాపై నమ్మకముంచి భాద్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల శ్రేయస్సుకై తమ వంతు భాద్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారుజిల్లా కౌన్సిలర్ లుగా.వి.వెంకన్న పిఎస్ హెచ్ ఎం బోనాలమరియు అబ్దుల్ రషీద్ ఎస్ ఏ బయో , శ్రీనివాస్ ఎస్ జి టి లు ఎన్నికయ్యారు.

## ఇసుక అక్రమార్కులకు బోధన్ రూరల్ ఎస్సై అండదండలు.



తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్.15.

నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని ఇసుక అక్రమ రవాణా మూడు పూలు ఆరు కాయలుగా అన్న చందంగా కొనసాగుతుంది ఇసుక అక్రమ రవాణాకు బోధన్ రూరల్ ఎస్సై పై అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఇసుక రవాణా వెనుక బోధన్ రూరల్ ఎస్సై అండదండలు ఉన్నట్లు ఆయన సమాచారం అందిస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆందోళన.

# మధ్యాహ్న భోజన నిర్వహణ కార్మికుల 6 నెలల బిల్లులు, వేతనాలు, 10, నెలల గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి

సిఐటియు డిమాండ్స్

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 15 తెలంగాణ పత్రిక

మధ్యాహ్నం భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు, నిర్వహణ బిల్లులు, 10, నెల ల కోడిగుడ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి గురి జాల శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయము విద్యాశాఖ అధికారి గారికి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాల నిర్వహణ బిల్లులు మరియు 10 నెలల కోడిగుడ్ల బిల్లును చెల్లించడం లేదని, ప్రభుత్వం గుడ్లకు ఇచ్చే బడ్జెట్ కి రెండు గుడ్లు కూడా రావడంలేదని పైగా మూడు కోడిగుడ్లు పెట్టాలని అధికారులు స్కూల్ సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారని పెట్టిన వాటికే పది నెలల నుండి బిల్లులు పెండింగ్లో ఉంటే కార్మికులు ఎంతకాలం అప్పుచేసి పెడతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని అధికారుల చుట్టూ కార్మికులు చెప్పులు అరిగేలా తిరిగిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ బిల్లులు యూక్లియర్లో ఉన్నాయని మాకు సంబంధం లేదని అధికారులు చేతులు దులుపుకుంటున్నారని మధ్యాహ్న భోజన నిర్వహణ సక్రమంగా సాగాలంటే బకాయి వేతనాలు బిల్లులు తక్షణమే చెల్లించాలని యూ కుబేర్,మధ్యాహ్న భోజన బిల్లులు మధ్యాహ్న భోజన బిల్లులు విడుదలను మినాయించి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కార్మికుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణకు కట్టెల పొయ్యి వాడొద్దని అన్ని బడుల్లో గ్యాస్ సౌకర్యం ఉండాలని అధికారులు పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నారని ఒకపక్క ప్రభుత్వం స్టవ్లు మాత్రమే ఇస్తామని,సిలిండర్లు కార్మికులు కొనుక్కోవాలని చెప్తున్నారని ఇది చాలా అన్యాయమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వం ఇచ్చే గ్యాస్ను తమ వ్యక్తిగతంగా ఉపయోగించుకోవడంలేదని బడి పిల్లలకే వంట చేసేందుకు ఉపయోగిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ఏమి బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తూ కార్మికులను బాధ్యులను చేయడం సరైన విధానం కాదని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో కొత్త మెనూ తీసుకొచ్చి రెండు రకాల కూరలు పెట్టాలని సాంబారు, రాగి జావా పోయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారు అని వాపోయారు. కేటాయించిన బడ్జెట్ పాత మెనుకే సరిపోవడంలేదని కొత్త మెనూ ఎలా పెట్టాలని అన్నారు. కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించి కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం చెల్లిస్తేనే నిర్వహణ చేయడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పిల్లలకి ఇచ్చే మేను



చార్జీలను పెంచి వాటికి అనుగుణంగా బడ్జెట్ను కూడా కేటాయించాలని, ప్రభుత్వమే అంగన్వాడి కేంద్రాల మాదిరిగా అన్ని పాఠశాలలకు గుడ్లను సరిపడా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దసరా పండుగ రోజున కూడా కార్మికులు తమ కుటుంబాలను వస్తులించిన పరిస్థితి దాపురించిందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు వారి ఖాతాలో వెయ్యాలని లేనిపక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరావాదిక సమ్మెలో వెళ్లడానికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న భోజనకార్మిక యూనియన్ కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా సిపిఎం నాయకులు మల్లారపు అరుణ్ కుమార్,కోనరావుపేట మండల మధ్యాహ్న భోజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గొట్టే బాలమని, పులి వసంత, వెంకట లక్ష్మీ,గడ్డం పద్మ, మ్యకాలా, కవిత, బుజ్జి గౌరవ్వ, లింగు రాధా తదితరులు మధ్యాహ్న భోజన కార్మికులుపాల్గొన్నారు.

## సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



-లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే, మైనాంపల్లి రోహిత్ రావు.

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట నవంబర్ 14 (తెలంగాణ పత్రిక )

చిన్నశంకరంపేట సొంతింటి కల సహకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనిని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారంచిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి తాండ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ప్రారంభోత్సవాలు చేశారు.ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్,డి.ఈ యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి పోతురాజు జనార్ధన్ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ మేడి గణేష్ నాయకులు పాల్గొన్నారు.

## రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ కార్పోరేటర్ శ్రావణ్ కుమార్

కూకట్పల్లి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)



మూసాపేట్ లో ముక్తార్ నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను డివిజన్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని వినియోగదారులకు ఆహారప్రియులకు అందిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు ముక్తార్ తోపాటు యువ నాయకులు తూము నిఖిల్ కుమార్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున నగర్లో బస్తీ దర్శన్ కార్యక్రమం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 15 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్ప నగేష్ నిర్వహించారు.కాలనీ వాసులు సూచించిన పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న డ్రైనేజీ పరిస్థితిని సమీక్షించి, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.అలాగే పలు ప్రాంతాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని గుర్తించి, రోడ్ల మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త సీసీ రోడ్లు వేయిస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన బస్తీ దర్శన్ పర్యటనలో వెలుగులోకి వచ్చిన డ్రైనేజీ లైన్ల సమస్యలకు సంబంధించి నిధులు మంజూరు చేయించే ప్రక్రియలో ఉన్నామని, త్వరలోనే పాత లైన్లను తొలగించి పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.కొన్ని ప్రదేశాల్లో రోడ్లు గుంతలమయంగా మారి నీరు నిల్వవుతున్న విషయాన్ని కాలనీ వాసులు ప్రస్తావించగా, వెంటనే ఐఆర్టీ విభాగం ద్వారా గుంతలు పూడ్చి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.(కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాం రెడ్డి, విఠల్, బాల్ రెడ్డి, బలరాం, అరుణ్ సింగ్, శాంతారాం, కాశీనాథం, కిష్టయ్య, బాగయ్య, బసవరాజు, వెంకటేశ్వర్లు, నర్సింహా గౌడ్, శేఖర్ రెడ్డి, నరేంద్ర రెడ్డి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కేపీహెచ్బీలో కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు

కూకట్పల్లి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ ఘన విజయాన్ని పురస్కరించుకుని కేపీహెచ్బీ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, పార్టీ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి, యువ నాయకులు కాజా నవీన్, నియోజకవర్గం సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, సీనియర్ నాయకులు, పలువురు మహిళా నాయకురాళ్ళు మాట్లాడుతూ, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా పాలనకు అన్నివర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంబీబీఎస్ పుస్తకాల పంపిణీ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 15



మెడికల్ విద్యలో ప్రతిభ కనబర్చి సీటు సాధించిన విద్యార్థి విద్య శ్రీ కి తొలి సంవత్సరం పాఠ్యపుస్తకాలను బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి. పేద కుటుంబాల నుంచి ఉన్నత విద్యలో ముందుకు సాగుతున్న విద్యార్థులకు అండగా నిలవడం నాయిని విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని విష్ణు రెడ్డి తెలిపారు. విద్యాశ్రీ లాంటి ప్రతిభావంతులకి సహాయం చేస్తూ విద్యాభివృద్ధికి ట్రస్ట్ కొనసాగింపుగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నకు 50 డివిజన్ అధ్యక్షుడు అప్సర్ పాషా,

శుభాకాంక్షలు తెలుపుతున్న 50డివిజన్ సయ్యద్ అఫ్సర్ పాషా



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 15

జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపొందిన ఆనందంలో అధ్యక్షులు సయ్యద్ అప్సర్ పాషా కుటుంబ సభ్యులతో కార్యకర్తలతో స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలో గీతం విద్యార్థిని

# ఆశ్రితకు బంగారు పతకం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 15 తెలంగాణ పత్రిక




ఇండియన్ పికిల్ బాల్ నేషనల్స్–2025లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదు క్యాంపస్ బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల అద్భుత ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. 18 ఏళ్లలోపు బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్‌లో మెరిసిన ఆశ్రిత జాతీయ స్థాయిలో తన క్రీడా నైపుణ్యాన్ని చాటింది. ఈ నెల 13 నుంచి 16 వరకు బెంగళూరులో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను భారతీయ పికిల్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కర్ణాటక పికిల్ బాల్, ప్రియా ఉత్పత్తి–సబాలా, ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్, ఎస్ఏఐ సహకారంతో నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి యువ క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో ఆశ్రిత అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది. డైరెక్టర్ ప్రవృత్ బి.హెచ్., చీఫ్ రిఫరీ కునాన్ పోఖామా సంతకాలతో కూడిన ప్రశంసా పత్రం, బంగారు పతకాన్ని అందజేసి ఆశ్రితను నిర్వాహకులు సత్కరించారు. ఆశ్రిత సాధించిన జాతీయ విజయంపై గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం. నారాయణరావు చౌదరి తదితరులు అభినందనలు తెలియజేశారు. గీతం తరఫున జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన ఆశ్రిత విశ్వవిద్యాలయానికి గర్వకారణమైందని వారు పేర్కొన్నారు. క్రీడారంగంలో ఆమె మరింత రాణించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ లో కాంగ్రెస్ ది తాత్కాలిక గెలుపుమాత్రమే

-రానున్న ఎన్నికల్లో ప్రజల శాశ్వత మద్దతు బీజేపీకే
-కొంగర రవికుమార్ బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు

పరకాల నియోజకవర్గం నవంబర్ 15 తెలంగాణపత్రిక



బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ–బీజేపీ కూటమి సాధించిన ఘన విజయం దేశ ప్రజల అభిప్రాయాన్ని స్పష్టంగా తెలిపింది. దేశఅభివృద్ధి, పారదర్శకత, మంచి పాలనపట్ల ప్రజల్లో ఉన్న ఆశలు మోదీ నాయకత్వంపై విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. మోదీ విజన్‌పై నమ్మకంతో బీహార్ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారు.తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అధికారం, డబ్బు, భయభ్రాంతుల ఆధారంగా కాంగ్రెస్ గెలిచినప్పటికీ ఇది తాత్కాలిక ఫలితం మాత్రమే. 6 గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. గతంలో ప్రజలను మోసం చేసిన బిఆర్ ఎస్ ను, ఇప్పుడు అబద్ధపు హామీలతో మోసం చేస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు రాష్ట్రంలో ఇక నమ్మడం లేదు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజల తీర్పు బీజేపీ పక్షాన వెలువడటం ఖాయం. తెలంగాణలో అభివృద్ధి, పారదర్శక పాలన, బలమైన నాయకత్వం అందించగల శక్తి కేవలం బీజేపీదే అని ప్రజలు స్పష్టంగా భావిస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై దీక్ష.. పాట పాడిన వరంగల్ శ్రీనివాస్



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 15

హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో బీసీ జేఏసీ విద్యార్థులు చేపట్టిన బీసీల ధర్మ పోరాట దీక్ష ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బీసీల రిజర్వేషన్ల సాధనకు ఏ విధంగా పోరాడాలో అనే పలు అంశాలపై బీసీ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు వరంగల్ శ్రీనివాస్ పాట రూపంలో పాడి వినిపించారు. బీసీల ఉద్యమంలో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించడం సంతోషకరమన్నారు. బీసీ రిజర్వేషన్లకు తన వంతుగా అనేక పాటలు రాసి ఉద్యమాన్ని నడిపిస్తానన్నారు.

# భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలు కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహణ

సంగారెడ్డి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...






తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన మహోన్నత పోరాటాన్ని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ– భారత అటవీ జాతుల స్వాతంత్ర పోరాటానికి బిర్సా ముండా ప్రేరణాత్మక చిహ్నమని, ఆయన జయంతి దేశవ్యాప్తంగా గౌరవంతో జరుపుకుంటున్నామన్నారు. ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని బ్రిటిష్ పాలనలో జరిగిన దోపిడీని బిర్సా ముండా అర్థం చేసుకున్నారని వివరించారు. ఆరోజుల్లో నేటి బీహార్–జారండ్ ప్రాంతాల్లో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి ఆయన సారథ్యం వహించారని, కేవలం 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధాన్ని ప్రకటించి అటవీ జాతుల హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడారని గుర్తుచేశారు. అటవీ జాతుల హక్కులు, గిరిజనుల అభ్యున్నతి, స్వాభిమాన రక్షణ కోసం బిర్సా ముండా చేసిన త్యాగాలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభ , గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి జన్మదిన శుభాకాంక్షలు

(తెలంగాణ పత్రిక నవంబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)







తెలంగాణ రాజకీయాల్లో వినూత్న సేవలతో, ప్రజలతో అనుబంధం కలిగిన నాయకుడిగా చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన ప్రముఖ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు కి జన్మదిన సందర్భంగా కరాటే వేణు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల అభ్యున్నతే తన లక్ష్యంగా చేసుకుని ఎన్నో దశాబ్దాల పాటు రాజకీయ రంగంలో విశేష సేవలు అందించిన తుమ్మల, అభివృద్ధి పట్ల తనదైన దృక్పథంతో ఖమ్మం జిల్లా ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేశారు. మంత్రి, ఎమ్మెల్యే, కార్మిక శాఖ బాధ్యతలు వంటి పలు ప్రతిష్ఠాత్మక పదవుల్లో పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిచ్చారు. పల్లెపల్లెకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేకత. సాధారణ ప్రజల నుండి ప్రతి వర్గానికి చెందిన వారి ఆవేదనలు అర్థం చేసుకుని, వాటిని ప్రభుత్వ స్థాయిలో ప్రతిఫలింపజేయడంలో ఆయన పాత్ర విశేషం.జన్మదినం సందర్భంగా తుమ్మల కి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కరాటే వేణు ఆకాంక్షించారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన అనుభవం, ప్రజా సేవ పట్ల నిబద్ధత యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంత ఇంటి కల సాకారం

ఇల్లంతకుంట, నవంబర్ 15 తెలంగాణ పత్రిక





పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫలితాలు అందుతున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇల్లంతకుంటలో 40, ఓబులాపూర్‌లో 24 ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్స్‌ను ప్రజాప్రతినిధులు అందజేశారు. అనంతరం హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్‌ను ప్రారంభించారు. నిర్మాణ వ్యయం తగ్గించడానికి, వాతావరణం చల్లగా ఉండేందుకు వినియోగించిన ఫిల్లర్ రూఫింగ్ టెక్నిక్‌ను అధికారులు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు విడతల్లో 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకొని ఇండ్లను త్వరగా పూర్తిచేసుకోవాలి” అని పేర్కొన్నారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో పథకం పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. తుది దశలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి..

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 15





మండలంలోని భూషణ్ రావుపేట్ , గంబీర్ పూర్ గ్రామల్లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార శాఖ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైటులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని దీనికి గాను ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తుందని ఒక ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుందని సబ్సిడీ పోను రైతులు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఈ అవకాశాన్ని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే ఆయిల్ పామ్ పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 4200 /- చొప్పున 4 సంవత్సరాల వరకు సబ్సిడీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు, ఈ పంటకి చీడపీడల సమస్య చాలా తక్కువ అని వడగండ్ల వాన కి ఎటూవంటి నష్టం ఉండదని, కోతుల సమస్య కూడా ఈ పంటకు ఉండదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలైన కోకో, వక్క వంటి పంటలు పెట్టుకోవడం వలన ఒకే భూమిలో అధిక ఆదాయం పొందవచ్చని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు, సంప్రదాయం పంటల సాగుకు బదులుగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందవలసిందిగా కోరుతూ, ఉద్యాన శాఖ కి వెంటనే దరఖాస్తులు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు , హరీష్ , సుష్మ , ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ సి ఇ ఓ లు అరుణ్, విజయ్ , రైతులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది
పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు
ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది

నార్సింగి నవంబర్ 15 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా రైతులు పంట వ్యర్థాలు దహనం చేయడం వల్ల భూసారానికి, రైతులకు నష్టం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి భారత్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయిని సారవంతమైన భూమి దెబ్బతింటుందనిన్నారు.రైతులు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వరి కొయ్యల మిగులు అవశేషాలతో సిరులు సంపాదించవచ్చని వరి కొయ్యాలు కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోయి ముఖ్యంగా నత్రజని,ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందని తెలిపారు.పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు,రైతుమిత్ర పురుగులు నశించడముతో పాటు పంట దిగుబడి సరిగా రాదుని భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయిని పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయిని అన్నారు.పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు,నెమళ్లు,తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది కావున దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయిని దీన్ని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది కాబట్టి సూపర్ ఫాస్ఫేట్ చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెరిగి కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుందనితెలిపారు.

# మహిళా శిశు వయోవృద్ధులు దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం లో భాగం గా

సంగారెడ్డి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

**శనివారంసంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజెన్స్ వాగ్థాన్ కార్యక్రమం కొనసాగింది .**

**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు .**







ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు... వృద్ధులు మన సమాజం యొక్క అమూల్యమైన సంపద. వారి అనుభవం, జీవన జ్ఞానం భవితరాలకు దారి చూపే మార్గదర్శకం. స్థిరమైన ప్రగతికి సీనియర్ సిటిజెన్స్ యొక్క ఆలోచనా పటిమ, అనుభవం బలమైన ఆధారంగా నిలుస్తాయి అని , సమాజ అభివృద్ధి,కి తోడ్పడతాయని అన్నారు. భారతదేశంలో వృద్ధుల జనాభా శాతం నిరంతరం పెరుగుతున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న కుటుంబ, ఆస్తి, ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక సమాజ మార్పులకు అనుగుణంగా కుటుంబ వ్యవస్థలు మారిపోవడం వల్ల వృద్ధులపై నిర్లక్ష్యం, ఒంటరితనం పెరుగుతున్నాయన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం, పెన్షన్ పథకాలు, ఆస్తి హక్కుల రక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. కొంతమంది ఎన్జీవోలు కూడా వృద్ధుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయం అని అన్నారు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ-సంక్షేమ చట్టం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. వృద్ధుల సంరక్షణలో ఎక్కడైనా సమస్యలు ఉంటే మహిళా-శిశు సంక్షేమ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కే. లలిత కుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులను మానసికంగా లేదా శారీరకంగా వేధించే ఘటనలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి కౌన్సిలింగ్ ద్వారా సమస్య పరిష్కారం దిశగా శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంత రావు , డాక్టర్, నాగ నిర్మల ,ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ కేర్ డాక్టర్ శశాంక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇమ్యునైజేషన్ అండ్ వ్యాక్సిన్, యూత్ అండ్ స్పోర్ట్స్ వెల్ఫేర్ ఆఫీసర్ కాసిం బేగ్, డి ఆర్ డి ఓ పెన్షన్ విభాగం షహవర్ బేగం , బాలల సంరక్షణ అధికారి రత్నం, వయోవృద్ధులు దివ్యాంగులు శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమెరా సహిష్ఠ, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 15 తెలంగాణ పత్రిక




స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్-036 ఆధ్వర్యంలో 2025-26 విద్యాసంవత్సరానికి మూడు సంవత్సరాల బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరిన 270 మంది విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులను నిర్వహించారు. కోర్సు నిర్మాణం, నియమాలు, తరగతుల వివరాలు వంటి అనేక అంశాలను విద్యార్థులకు వివరిస్తూ అధ్యాపకులు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రతి ఆదివారం తరగతులకు తప్పనిసరిగా హాజరై చదువులో శ్రద్ధ చూపాలని సూచించారు. రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా విజ్ఞానం సంపాదించి జీవితంలో ఉన్నత స్థానాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువులకు దూరమైన వారికి మళ్లీ చదువుకునే అవకాశాన్ని ఓపెన్ యూనివర్సిటీ కల్పిస్తుందన్న విషయాన్ని గుర్తుచేశారు. మారుతున్న టెక్నాలజీలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి తరగతులను కూడా యూనివర్సిటీ ప్రవేశపెడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్ ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.

కార్యక్రమ సమన్వయకర్త, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ నోముల యోగిబాబు మాట్లాడుతూ యూనివర్సిటీ తరగతులు, కోర్సులు, పరీక్షలు, ఫీజులు మరియు కరికులం సంబంధిత తాజా సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను విద్యార్థులు తరచుగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్సు కౌన్సిలర్లు డాక్టర్ కృష్ణమూర్తి, ప్రశాంత్, రాజేశ్వరి, సువర్ణ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు అందించారు.

# జిన్నారం మున్సిపాలిటీలో ఇంద్రమ్మ గృహాల ప్రారంభం

**పేదల కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 15 తెలంగాణ పత్రిక





జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో ఇంద్రమ్మ గృహాల ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పేదలకు నేరుగా గృహనిర్మాణ సౌకర్యాలు అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆనందం కలిగించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పేద ప్రజల పక్షాన ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.(జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని సోలకపల్లి, ఇమామ్‌నగర్ గ్రామాల్లో నిర్మించిన ఇంద్రమ్మ గృహాలను అధికారికంగా ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో జిన్నారం మండల్ ఎమ్మార్వో దేవదాస్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఎస్ఐ హనుమంత్, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ వసుధ, ఏఈ సజ్జల, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. అంతేకాకుండా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం, మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్, లయన్స్ క్లబ్ రామాయంపేట వారి ఆధ్వర్యంలో..

భిక్నూర్, నవంబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )




కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ ఆఫీస్ దగ్గర, ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేశారు, ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు పరీక్షలు నిర్వహించారు, సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది, ఈ వైద్య శిబిరంలో 132 మందికి షుగర్, బిపి, టెస్టులు చేయడం జరిగింది, ఆపరేషన్ పరీక్షలు అవసరము ఉన్నవాళ్లను 32 మందిని రిఫర్ రాయడం జరిగింది, వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు, పరీక్షలు చేయడం జరుగుతుంది అని ఈ వైద్య శిబిరంలో , డాక్టర్లు శ్రావణి, రమణి, సత్యప్రియ, ఉష, మార్కెటింగ్ ఇన్చార్జి కుమారస్వామి, నాగార్జున, బాలకృష్ణ, కవిత, ఝాన్సీ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోసానిపేట మూలమలుపు వద్ద రేడియం ప్రమాద సూచికలు ఏర్పాటు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 15



ఇటీవల పోసానిపేట శివారులో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం వలన ప్రమాద నివారణ చర్యలలో భాగంగా కథలపూర్ ఎస్సై నవీన్ కుమార్ గారు పోసానిపేట మూలమలుపు వద్ద వేగాన్ని తగ్గించుటకై రేడియం స్టిక్కర్లు అతికించబడిన ప్రమాద సూచిక డ్రంబ్ లను ఏర్పాటు చేయబడేను. అంతే కాకుండా రోడ్డు కి ఇరువైపులా అధికంగా పెరిగిన గడ్డిని తొలగించి ప్రమాద నివారణ కై ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది.

## బి ఆర్ ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడిగా బైరి నవీన్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షం లో డివిజన్ కార్యకర్తలు నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా బైరీ నవీన్ గౌడ్ ను డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది.

## ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కే.కే.డి

కూకట్‌పల్లి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన వి.నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొంతమాల కిషోర్ కుమార్ రెడ్డి (కేకేడీ) మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యువకుడైన నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి కష్టాల్లో ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. నవీన్ యాదవ్ తోనే నియోజకవర్గం అన్నిరంగాల్లో మరింత అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలోని ప్రజాపాలనకు అన్నివర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతునిచ్చి అఖండ మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించిన ప్రతిఒక్కరికి కేకేడి కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ స్థాయి కార్యకర్తలతో సన్నాహక సమావేశం

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 15



భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆదేశానుసారం కథలాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు మారుతి మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19తారీఖున హుజురాబాద్ లో జరిగే బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ ల సమావేశానికి మండలం నుండి అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచంధర్ గారు మరియు చంద్ర శేఖర్ జీ గారు పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో నరెడ్ల రవి,గాందారి శ్రీనివాస్,యాటకర్ల అశోక్,బండ అంజయ్య,ఆరే శివ, నారాయణ,సునీల్,ప్రసాద్,కిషోర్, రాజేష్,కమలాకర్,రాజాం,లింగమూర్తి బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బిజెపి కార్యకర్తల సమావేశం

**-ముఖ్య అతిథులుగా ఆడెపు రవీందర్ గూడూరి భాస్కర్ హాజరు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 15



భారతీయ జనతా పార్టీ జిల్లా ఆదేశాల మేరకు శనివారం రోజున గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన మండల నాయకుల సమావేశం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఆడెపు రవీందర్ గూడూరి భాస్కర్ హాజరయ్యారు నాయకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో నిర్వహించబోతున్న భారీ పాదయాత్ర కు అధిక సంఖ్యలో పాల్గొనాలని 19 తేదీన హుజురాబాద్ లో నిర్వహించే సమావేశానికి ప్రతి బూత్ నుండి బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్లు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు మోహన్ నర్సింలు నాయకులు గంట అశోక్ గుర్రం నాగరాజుగౌడ్ కావేటి దుర్గేష్ స్వామి ఆంజనేయులు సర్వోత్తమ్ నర్సింలు రవీందర్ శ్రీనివాస్ చారి సంతోష్ చారి దేవేందర్ యాదవ్ ప్రసాద్ చంద్రం యాదవ్ రాజు రెడ్డి పుల్యా నాయక్ సంగని లింగం రవీందర్ నాయక్ రాజు శ్రీనివాస్ గౌడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కాశీలో కార్తిక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణవ్రతములు, అభిషేకాలు,

భిక్నూర్, నవంబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రంలో గల, శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభులింగ మహా క్షేత్రం దేవాలయం లో , కార్తీక చివరి శనివారం రోజున భక్తులు వేకువజామున దేవాలయంకు వచ్చి, మూల బావి నీటితో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శనం చేసుకొని, అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతములు చేసుకున్నారు, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# " నేటి బాలలే-రేపటి పౌరులు"




కామారెడ్డి, నవంబర్15(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నేటి బాలలే రేపటి పౌరులని,విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పర్చుకుని ఆ దిశగా కష్టపడి చదవాలని శ్లోక ఇనోవేటివ్ పాఠశాల కరస్పండెంట్ జలిగామ శ్రీకాంత్ అన్నారు.శనివారం వరలక్ష్మి కల్యాణ మండపంలో చిల్డ్రన్స్ డేను పురసరించుకొని శ్లోక సూపర్ కిడ్స్ ప్రోగ్రాంని నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ..దేశ తొలి ప్రధాన మంత్రి నెహ్రూ కూడా పిల్లలను పూలతో పోల్చారని, అలాంటి విద్యార్థులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు.పిల్లలు బయట జంక్ ఫుడ్ తినడంతో ఆరోగ్య సమస్యలు వస్తాయని,వాటికి దూరంగా ఉండాలని సూచించారు.పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులు వివిధ రకాల వేషధారణతో పాఠశాల ఆవరణంలో కలియ తిరగడంతో చిన్నారుల వేషధారణ చూసిన పలువురు ఆసక్తిగా తిలకించారు.సాంస్కృతిక కార్యక్రమాలతో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యోగ గురువు మురళిదర్ రాజు,ఇంపాక్ట్ ట్రైనర్ నవీన్,నవనీత,సీనియర్ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు,విద్యార్థులకు పాల్గొన్నారు.

# పటాన్చెరులో విస్తృత కార్డెన్ సెర్చ్ - 78 అనుమానిత వాహనాల స్వాధీనం



పటాన్చెరు నవంబర్15 (తెలంగాణ పత్రిక

ఇంద్రేశం మున్సిపాలిటీ రామేశ్వరంబండ పరిధిలో గల వికర్ సెక్షన్ కాలనీలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్న ఈ తనిఖీలు శనివారం ఉదయం ప్రత్యేక నిఘాలో చేపట్టారు. శోధనలో భాగంగా సరైన పత్రాలు లేని 78 అనుమానిత వాహనాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని పటాన్చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తరువాత కాలనీవాసులకు పోలీసులు డ్రగ్స్ వంటి మారక ద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలు, వాటి దుర్వినియోగం వలన యువతపై పడే ప్రతికూల ప్రభావాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సకినాల వెంకటేశ్వరావు నీ పరామర్శించిన

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీ, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం మాజీ అధ్యక్షులు ,సకినాల వెంకటేశ్వరావు కి యాక్సిడెంట్ జరిగి కాలు విరిగింది,ఇట్టి విషయం తెలిసిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ, వెంకటేశ్వరావు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించడం జరిగింది, ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు, బిఆర్ఎస్ ప్రభుత్వం మీద ఎన్నో పోరాటాలు చేసి, లక్ష్మీదేవి పల్లి మండలం లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పదివేల సభ్యత్వాలు చేసి, కాకి పార్టీని ముందంజలో నిలిపిన వ్యక్తి, అలాంటి వ్యక్తిని కాపాడుకోవాల బాధిత కాంగ్రెస్ పార్టీపై ఉందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇలాంటి నాయకుడు అవసరమని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, అన్నారు.

# సైబర్ నేరాల భారిన పడకుండా అప్రమత్తతే ప్రధాన ఆయుధం:జిల్లా ఎస్పీ

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 15, తెలంగాణ పత్రిక

అత్యాశకు పోయి వ్యక్తిగత సమాచారం,బ్యాంకింగ్ సమాచారం ఎవరితో పంచుకోవద్దు.సైబర్ నేరాల నివారణలో ప్రజల సహకారం అత్యంత కీలకం.సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయాలి.గడిచిన సంవత్సర కాలంలో జిల్లాలో 64 కేసులు నమోదు,?54,97,683/- రూపాయలు రికవరీ బాధితులకు అందజేత.డిజిటల్ యుగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాగాళ్ళు కూడా కొత్త కొత్త రూపాల్లో ప్రజలను మోసగిస్తున్నరని, వారి భారిన పడకుండా అప్రమత్తతే ప్రధాన ఆయుధం అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఫోన్ కాల్స్, సోషల్ మీడియా,బ్యాంకింగ్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లింకులు, లక్కీ డ్రాలు,ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు వంటి అనేక మార్గాల్లో మోసగాళ్లు ప్రజల డేటా, డబ్బు ఎత్తుకుపోవడానికి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాల నివారణకు



కృషి చేయాలని సూచించారు.జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టడంలో సైబర్ క్రైమ్ టీ , సైబర్ వారియర్లు పకడ్బందిగా వ్యవహరిస్తు వచ్చిన ప్రతి పిర్యాదు వెంటనే నమోదు చేసి విచారణ ప్రారంభించడం, ఆధునిక సాంకేతికత ఆధారంగా గడిచిన సంవత్సరం కాలంలో జిల్లాలో 64 సైబర్ కేసులను నమోదు,వచ్చిన సైబర్ పిర్యాదులలో వెంటనే స్పందించి 36,29,853/- రూపాయలు ఫ్రీజ్ చేయడంతో పాటు బాధితులు కోల్పోయిన మొత్తం ?54,97,683/- రూపాయలను రికవరీ చేసి వారికి తిరిగి అందజేయడం జరిగిందని తెలిపారు.సైబర్ క్రైమ్ టీమ్, సైబర్ వారియర్లు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులను సందర్శిస్తూ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ భద్రతపై అవగాహన పెంపొందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. .

**సైబర్ నేరాల భారిన పడకుండా ప్రజలకు సూచనలు.**

అనవసర కాల్స్/తెలియని లింకులను నమ్మవద్దు.
బ్యాంక్ ఓటిపి, పిన్, సీవీవీ ఎవరికీ చెప్పొద్దు.
రుణ యాప్స్, ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్ పేరుతో వచ్చే సందేహాస్పద ఆఫర్లను నమ్మొద్దు.
ఫేక్ ప్రొఫైల్స్, కోడ్స్, ఫేక్ జాబ్ ఆఫర్లను గుర్తించి దూరంగా ఉండండి.
మోసపోయిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి.

# సిద్దెల రవి కి ఉత్తమ లెక్చరర్ అవార్డు

అవార్డు ప్రధానం చేసిన, భద్రాచలం శాసనసభ్యులు, తెల్లం వెంకట్రావు

కొత్తగూడెం ఆర్సి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం మైనార్టీ గురుకుల సొసైటీ అందిస్తున్న జాతీయ విద్య దినోత్సవం 2025 వేడుకల సందర్భంగా స్థానిక భద్రాచలం మైనారిటీ గురుకులంలో కామర్స్ లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రముఖ విద్యావేత్త , అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డ్ గ్రహీత సిద్దెల రవి కి 2025 ఉత్తమ లెక్చరర్ (బెస్ట్ లెక్చరర్) అవార్డు రావడం జరిగింది విధుల పట్ల అంకితభవం, చక్కని క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ, విద్యార్థులతో మమేకమై సరళమైన మార్గంలో పాఠాలు బోధిస్తూ, విధులలో చేరిన నాటి నుండి వంద శాతం ఉత్తీర్ణత అందించడంతో పాటు, తల్లిదండ్రులతో స్నేహ సంబంధం పెంచుకుంటు ప్రతి సంవత్సరం కొత్తగా విద్యార్థులను అడ్మిషన్ చేయించడంలో కీలక పాత్ర పోషించి, అన్ని విషయాల్లో సొసైటీ సెక్రటరీ మరియు అధికారుల ఆదేశాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్న కాలేజీకి, మంచిపేరు ,గుర్తింపు రావడంలో చేసిన కృషికి గాను, తెలంగాణ మైనార్టీ గురుకుల సొసైటీ సెక్రటరీ ఆదేశాల మేరకు 2025 మైనారిటీ డే మరియు 2025 జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బెస్ట్ లెక్చరర్ అవార్డు రావడం జరిగింది. భద్రాచలం మైనారిటీ గురుకులంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే, తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా మైనారిటీ పెద్దలు, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య , తల్లిదండ్రుల సమక్షంలో సిద్దెల రవి కి ఈ అవార్డు అందించి ఘనంగా సత్కరించారు,కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు మునాఫ్, సెక్రటరీ జానీ, అబ్దుల్ రహమాన్, వజీర్, బాబా అబ్దుల్లా, భాజీ, మహమూద్, దావూద్, గౌస్ పాషా, రఫీ, హస్సేన్, తల్లిదండ్రులు , లెక్చరర్స్ , టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సిద్దెల రవి కి శుభాకాంక్షలు తెలిపారు, తమ సేవలను గుర్తించి,




ఈ అవార్డు అందించిన సెక్రటరీ షఫీ ఉల్లా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవ రావు, ప్రాంతీయ స్థాయి పర్యవేక్షకులు ( ఆర్ ఎల్ సి) ఏం జే అరుణ కుమారి, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య లకు సిద్దెల రవి తన వినమ్ర కృతజ్ఞతలు తెలిపారు.

# బిక్కవాగు బ్రిడ్జిపై అసంతృప్తి - గ్రామంలోనే ఎమ్మెల్యేను అడ్డుకున్న యువకులు

ఇల్లంతకుంట, నవంబర్ 15 తెలంగాణ పత్రిక

అనంతారం గ్రామంలో బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణంపై గ్రామ యువకుల ఆగ్రహం . పలుమార్లు హామీ ఇచ్చినా పనులు ప్రారంభం కాకపోవడంతో శనివారం గ్రామానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను యువకులు అడ్డుకుని నిలదీశారు.ఎన్నికల ముందు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం"అని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని యువత ప్రశ్నించింది. తట్టేడు మట్టి కూడా వేయని పరిస్థితి మాటల్లోనే అభివృద్ధి ఉంటుంది కానీ పనుల్లో కనిపించడం లేదు"అని యువకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ యువకుడు అక్కెం నాగరాజు మాట్లాడుతూ "ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో కూడా బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు పనులు మొదలుకాలేదు.



కాంట్రాక్టర్లు రావడం లేదనే సమాధానం బాధ్యతారాహిత్యంగా ఉంది అని మండిపడ్డారు.మండలంలోని అనేక గ్రామాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యువకులు తెలిపారు. "ప్రజల సమస్యలపై ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలు



రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు అని యువత హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో వొల్లాల మధు, ఉతకం వెంకటేష్, వొల్లాల విన్ను, అల్లెపు కార్తీక్, చొప్పరి కిరణ్, సింగరి అఖిల్, చొప్పరి నాగరాజు, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తార స్కిన్ హెయిర్ క్లినిక్ ను ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక):-



తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా స్థాపించిన తార స్కిన్,హెయిర్ క్లినిక్ ను టీజీ క్యాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.తుర్కయంజాల్ పరిసర ప్రాంతాలకు ఈ కొత్త క్లినిక్ మెరుగైన ఆరోగ్య సేవలను అందిస్తూ ఒక మైలురాయిగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.క్లినిక్‌లో ఆధునిక వైద్య సదుపాయాలు,అత్యాధునిక చికిత్సా పద్ధతులు,ప్రజలకు అందుబాటు ధరల్లో సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు నిర్వాహకులు కొత్త కుర్మ సత్తయ్యకు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ ఉప సర్పంచ్ తుల్లా నర్సింలు గౌడ్,నరేందర్ గౌడ్,మేతరి శంకర్,క్లినిక్ డాక్టర్లు,మేనేజ్‌మెంట్ శ్వేతా బాలు పాల్గొన్నారు.



# నేడే కొత్తగూడెం క్లబ్బులో మెగా జాబ్ మేళ

-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సారథ్యంలో సింగరేణి బలరాం
-ప్రోత్సలంతో జాబ్ మేళా, సద్వినియోగం చేసుకోండి
-సిపిఐ మహిళ నాయకురాలు, కరిసే రత్నకుమారి

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



ఈ గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ ఉద్యోగంతో మీ కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఈ గొప్ప అవకాశాన్ని మన కూనం నేని సాంబశివరావు ,65 కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి 3000 ఉద్యోగాల పైన మన నిరుద్యోగ యువతకు తీసుకువచ్చారు, ఇంత గొప్ప అవకాశాన్ని మన ముందుకు తెచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే సాంబశివరావు,కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవకాశాన్ని మీరందరూ ఈ మెగా జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోగలరని భద్రాద్రి కొత్తగూడెం మహిళా సమాఖ్య నుండి కోరుకుంటున్నాము,.. న్యూ ఇయర్ కోడ్ ని స్కాన్ చేసి రిజిస్టర్ చేసుకోండి, జాబ్ మేళా శిబిరంలో కూడా రిజిస్ట్రేషన్ చేయించుకో ఈ శిబిరం కొత్తగూడెం సిపిఐ బస్టాండ్ రోడ్డు పెట్రోల్ బంక్ దాటిన తర్వాత కొత్తగూడెం క్లబ్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకునిర్వహించబడును . కరీష రత్నకుమారి సిపిఐ.

# మల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ఓదెల/ నవంబర్ 15(తెలంగాణ పత్రిక)

సామూహిక సత్యనారాయణ వ్రతాలు ప్రముఖ ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఉత్పన్న ఏకాదశి శనివారం రోజున ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆధ్వర్యంలో రామాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచారి మరియు నరసింహ చారి మంత్రోచ్ఛారణ మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం. ఆచరించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చీకట్లమొండయ్య మాట్లాడుతూ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలకు దాదాపు 1016 జంటలు వ్రతాలకు హాజరయ్యారు ఆలయ చరిత్రలోనే ఇలాంటి సత్యనారాయణ వ్రతం చేయడం ఇదే మొదటి సారి అని ఇలాంటి సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేయడం చాలా ఆనందంగా ఉందని ఇన్ని జంటలతో ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం చాలా శుభ పరిణామం అని అన్నారు ఇలాంటి మరిన్ని కార్యక్రమం చేసి ఆలయానికి ఒక మంచి ఆదాయమే కాకుండా



ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఇలాంటి మంచి సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని పెట్టడం ఈ ఆలయంలో ఎంతో సంతోషంగా ఉందని మేము మా కుటుంబ సమేతంగా వచ్చి ఈ సత్యనారాయణ వ్రతంలో కూర్చోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఇంకా అనేక కార్యక్రమాలు చేయాలని భక్తులను భగవంతుడికి అంకితం చేసే కార్యక్రమం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని భక్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ ఈవో బి సదయ్య అన్ని సౌకర్యాలు కల్పించారు కార్యక్రమంలో ఆలయ



పాలకమండలి. చైర్మన్ చీకట్ల మొండయ్య మరియు ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి. తీర్థాల రాజారాం. ఉప్పల శ్రవణ్ కుమార్. తాళ్లపల్లి శ్రీనివాస్. సామల యామిని. కొండ శ్రీనివాస్. జిలక రవీందర్ తోపాటు మాజీ ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి అంకం రమేష్ మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్. కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సాయ గౌడ్ తో పాటు వివిధ తోపాటు స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సీసీఐ కిసాన్ కపాస్ అప్ ను రద్దు చేయాలి

**పత్తిపై సీసీఐ పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలి**
**సదాశివపేట్ సీసీఐ అధికారిని తొలగించాలి**
**రైతు సంగం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు**

సదాశివపేట,నవంబర్ 15,(తెలంగాణ పత్రిక )

సిసిఐ పత్తికి ఎకరాకు 7క్వింటాళ్ళ పరిమితిని ఎత్తేయాలని,కిసాన్ కపాస్ అప్ ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంగం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సదాశివపేట్ చందాపూర్ పత్తి మిల్లు వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సీసీఐ కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్తో రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని విమర్శించారు. సీసీఐ ఆంక్షల వల్ల కొనుగోలుకేంద్రాల్లో పత్తిని అమ్ము కునే పరిస్థితి లేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులు తెచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న సదాశివ పేట్ సీసీఐ అధికారిని తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం సీసీఐ ఆంక్షలు పెట్టిందని విమర్శించారు. పాత విధానం పైనే పత్తి ని కొనాలని అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి సర్కారు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు సీసీఐ నిబంధనలు తొలగించాలని అన్నారు . పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం సుంకాన్ని ఎత్తివేసి, దేశంలోని 50 లక్షల మంది పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం నిలువునా ముంచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు



వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు టి. భూషణం, నాయకులు టి. రవి, శ్రీనివాస్, నందిశ్వర్, మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు..

# చైతన్యం శాశ్వతం శాంతం- వ్యోమాతీతం నిరంజనం వాదబిందు కళాతీతం- తస్మైశ్రీ గురవే నమః

**-ఓం శ్రీ గురు బసవలింగాయ నమః**
**-శ్రీమన్ నిరంజన ప్రణవ స్వరూపులు లింగైక్య**
**-జగద్గురు విరూపాక్షనంద మహాస్వాముల వారి 53వ వార్షిక పుణ్యస్మరణోత్సవం.**

సదాశివపేట, నవంబర్ 15,(తెలంగాణ పత్రిక )

శ్రీమన్ నిరంజన ప్రణవ స్వరూపులు లింగైక్య జగద్గురు నీలకంఠ మహాస్వాముల వారి ఆదేశానుసారముగా సదాశివపేట సంస్థాన పెద్దమఠం నందు శ్రీ మ.ని.ప్ర. డా॥ శాంతలింగ మహాస్వాములవారు దుదుని ఆలంపల్లి మఠం గారి సమక్షమంలో ఉదయం 8-15 ని లకు షట్స్థల ధ్వజారోహణ. ఉ? 9-00 గం?లకు భక్త మహేశ్వరులకు శివదీక్ష (కారణాలు) నిర్వహించడం జరిగింది తదుపరి 11-05 ని?లకు పూజ్య గురువులు గద్దిగెకు మహాన్యాస పూర్వకముగా రుద్రాభిషేకము, సహస్రబిల్వార్చన, మంత్రపుష్పం,



నైవేద్యం, మహా మంగళహారతి, మ?1-00 గం?లకు మహాప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని పెద్ద మఠం లింగానంద్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పూజ్య గురువర్యులు శ్రీ ష బ్ర శివయోగి శివాచార్య మహాస్వాములు తంగడపల్లి వీపూజ శ్రీ అవధూత దత్తగిరి మహారాజ్ బద్దిపూర్ పూజ్యశ్రీ డా॥ మహంతయ్య స్వామి



తెలంగాణ దేవాలయ ధర్మాదాయ శాఖ, శ్రీ గందిగె రాజు గారు అధ్యక్షులు వీరశైవ సమాజం- ఎడ్లబజార్, శ్రీ చీల మల్లన్న గారు అధ్యక్షులు వీరశైవ సమాజం- చౌకి మఠం , అర్చక పురోహితులు శివ శ్రీ జంగం మహేష్ స్వామి, అనిమిశెట్టి జయప్రకాష్, చందు స్వామి, అంబ్రమాది రాచన్న, పలు మామిడి వీరేశం, మరియు సమస్త రక్త బృందం పాల్గొన్నారు.

# దేవరుప్పులలో ఆర్ఎంపీ పి ఎంపీల నిరసన

**-శాంతియుత ర్యాలీ, అంబేద్కర్ కు వినతిపత్రం అందజేత**
**-ఆర్ఎంపి పిఎంపి లపై దాడులు చేస్తే సహించేది లేదు**
**-జనగామ జిల్లా అధ్యక్షులు పసునూరి సత్యనారాయణ**

దేవరుప్పుల, నవంబర్ 15 (తెలంగాణ పత్రిక):

-ఆర్ఎంపి, పిఎంపీ లపై దాడులకు నిరసనగా, గ్రామీణ వైద్యులు దేవరుప్పుల మండల కేంద్రంలో శనివారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరుప్పుల చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్ఎంపీ, పీఎంపీ మండల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకపోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్ఎంపీపీ ఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు పసునూరి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న



ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామన్నారు. ఆర్.ఎం.పి పిఎంపీ లపై జిల్లాలోని పలు మండలాల్లో డీఎం అండ్ హెచ్ వో నిర్వహించిన దాడులను ఖండిస్తున్నామన్నారు. నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యాన్ని అందిస్తున్న తమపై ఐఎంఏ దాడులు చేయడం సరికాదన్నారు. గ్రామీణ వైద్యులపై, ఐఎంఏ దాడులు వెంటనే ఆపాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రఘు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సతీష్, మండల ఉపాధ్యక్షులు గుండు సుధాకర్, శ్రీను, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ముధోల్:15నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని కోలిగల్లి కి చెందిన వరగంటి గంగాప్రసాద్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసాను కల్పించారు. ఆయన వెంట మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, పీఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, నాయకులు తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్, వరగంటి జీవన్ తో పాటు తదితరులున్నారు.ద

## జూబ్లీహిల్స్ గెలుపుపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు



ఓదెల నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో శనివారం ఓదెల మండల హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు ఆదేశాల మేరకు సంబరాలు జరుపుకున్నారు... ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకలు అమ్ముల బిక్షపతి, గాజుల శివశంకర్, కాసారపు శ్రీనివాస్, అసరి ఎర్రయ్య, మకోటి రాజయ్య, అమ్ముల మల్లయ్య, మకోటి రాములు,అసరి కొమురయ్య, గుండేటి సాయిలు, బండి ఐలయ్య, గంట కొమురయ్య, పాలితం పోశమల్లు, గంట లక్సమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి అభినందనలు తెలిపిన అల్లం సతీష్

ఓదెల నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించిన మంత్రి వివేక్ వెంకటస్వామి కి అభినందనలు తెలిపిన అల్లం సతీష్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలను మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మూడు నెలలుగా తీసుకొని నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడంతో శనివారం హైదరాబాద్ మంత్రి నివాసంలో కలిసి పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపిన అల్లం సతీష్. ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఎనలేని కృషి చేసి ఓటర్లను ఒప్పించి భారీ మెజార్టీ సాధించాడని అదేవిధంగా మా ఓదెల మండల కేంద్రానికి. మంత్రి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరడం జరిగిందని దానికి తప్పకుండా సహకరిస్తానని తెలిపారని అల్లం సతీష్ అన్నారు.



## కటికెనపల్లి విద్యార్థులకు టై, బెల్ట్, ఐడెంటిటీ కార్డుల వితరణ

తెలంగాణ పత్రిక ధర్మారం నవంబర్ 15



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ రామడుగు గంగారెడ్డి మూడు వేల రుపాయల విలువైన టైం, బెల్ట్స్, ఐడెంటిటీ కార్డులు శనివారం మధ్యాహ్నం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కటికనపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. మల్లేశం మాట్లాడుతూ కటికనపల్లి గ్రామంలో ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యాభివృద్ధికి సహకారం అందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాత గంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నున్సావత్ మోతిలాల్ నాయక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ రామడుగు భాగ్యలక్ష్మి, పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ బట్టు కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ రామడుగు గంగారెడ్డి, బల్ల రమేష్,బోనగిరి అజయ్ కుమార్, తుమ్మ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫేడ్ కొనుగోలు కేంద్రం సందర్శన

**జిల్లాకిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి..**



మల్లాపూర్ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం సందర్శించడం జరిగింది అక్కడ ఉన్న రైతుల సమస్యలు తెలుసుకుని మరియు మార్కుఫెడ్ ఏజెన్సీ వారిని పిలిపించుకొని వారి సమస్యలను తెలుసుకొని మాక్కలు 800 క్వింటల్ జోకబడినవి ఉన్నాయి మాకు లారీల సమస్య ఉందని చెప్పడం జరిగింది వెనువెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి లారీలు కావాలని అధికారులకు చెప్పడం జరిగింది అధికారుల స్పందించి మేము పంపిస్తామని మాటే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మరిపెల్లి మల్లయ్య, బండారి రమేష్ సిరిపురం రవీందర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి సోమయ్య పెరుమల రాజేందర్ గౌడ్ రైతులు నాయకులు పాల్గొన్నారు.

## బీహార్ లో బీజేపీ భారీ విజయం సాధించడంతో మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 15

శనివారం రోజున భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు బీహార్ లో బీజేపీ విజయం దంక మోగించిన సందర్బంగా టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణి చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ బీహార్లో బీజేపీ కీ విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తున్న తరుణంలో బీహార్ ప్రజలు బీజేపీ నీ గెలిపించుకోవడం పట్ల హార్షం వ్యక్తం చేసారు రాబోవు రోజుల్లో భారత్ మొత్తం కాషాయమయం అవుతుందని సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాందారి శ్రీనివాస్, నరెడ్ల రవి,ఆరే శివ,యాటకర్ల అశోక్, బండ అంజయ్య,నారాయణ,ప్రణీత్ ,సునీల్ప్రసాద్,కిషోర్, కమలాకర్, తిరుపతి, రాము,రాజేష్ ,భూమేష్,సాయిరెడ్డి, జెలందర్, నాగేష్ పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్. గంగారం మండల అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్

పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, టీఎస్ యుటిఎఫ్. (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) గంగారం మండల అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ ను శనివారం రోజున, గంగారం మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్. మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకుబ్ పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ గంగారం మండల కమిటీ ఎన్నికను నిర్వహించారు. అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా బానోత్ ఈరు లాల్, ఉపాధ్యక్షులుగా సుంచ శ్రీనివాస్, వట్టం అనూష, కోశాధికారి బంగారి లలితా దేవి, కార్యదర్శులుగా స్వర్ణపాక సమ్మయ్య, జి. అరుణ, బి. సుజాత, టి. సుకన్య, ఆడిట్ కమిటీ సభ్యులుగా వజ్జ చంద్రకళ, సువర్ణపాక చిన్న జగ్గయ్య లను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఏల ను వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్స్ అన్నింటినీ కూడా వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యు టి ఎఫ్ జిల్లా నాయకులు మల్కం వీరస్వామి, ఈసం నరసింహా రావులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

సంగారెడ్డి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లా రాయికోడు మండల పరిధిలోని రోజు ఉదయం 11 గంటలకు పీప్పడుపల్లి గ్రామంలో మంత్రి వర్యులు ప్రియతమ నాయకులు దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు వైద్యం చేయించుకున్న వారి సహాయపడుతుందని సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు మాజీ సర్పంచుల పూర్వం అధ్యక్షులు సతీష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పాటిల్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మాజీ ఎంపిటిసి కృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు.

## గుంతలతో నిండిన రోడ్లను త్వరగా నిర్మించాలని డిమాండ్ చేస్తూ...
## బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన మహా ధర్నా

నర్సంపేట నవంబర్ 15 తెలంగాణపత్రిక





నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట పట్టణం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మాదన్నపేట రోడ్డు నుండి అనేక గ్రామీణ, రహదారులు పాడైపోయి, గుంతలు ఏర్పడి, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని నిరసన ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన సమస్యలు:**

గుంతలమయం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కంకర తేలి, గుంతలు ఏర్పడ్డాయి.ప్రమాదాలు: గుంతలతో ఉన్న రోడ్లపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి, ప్రయాణ ఇబ్బందులు: రోడ్లు బురదమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. నిధులున్నా పనులు లేవు: రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరై పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అమృత్ పథకం కింద 32 కోట్లు నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి వచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు కేటాయించి క్లీన్ సిటీగా ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే 52 కోట్ల అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు వారం పది రోజుల్లో మీరు ఈ రోడ్డును తాత్కాలిక మరమ్మత్ చేయని యెడల బిజెపి ఆధ్వర్యంలో మా సొంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతు చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కు సవాల్ విసరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ,ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు,పట్టణ రూరల్ ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

కరీంనగర్ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక) :



పెద్దపల్లి గిరిజన వసతి గృహంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడుందెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, బిర్సా ముండా చిన్న వయసులోనే జాతి కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధపడ్డ మహానుభావుడని పేర్కొన్నారు. ఆదివాసీల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కగారు పేరుతో అమాయక ఆదివాసీలపై యుద్ధ వాతావరణం సృష్టించడం విచారకరమని ఆయన విమర్శించారు."పాకిస్తాన్ సరిహద్దులో జెండా ఎగరేసినట్టు రాష్ట్రంలోనే ఆదివాసీలను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆదివాసీ మహిళలు హింసకు గురైనప్పుడు, గ్రామాలు విధ్వంసమై పోయినప్పుడు వారి లోపల భారత్‌మాత కనిపించలేదా?" అంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ప్రశ్నలు లేవనెత్తారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆదివాసీలు పేదరిక రేఖ వైపు నెట్టి వేయబడుతున్నారని మండిపడ్డ రవీందర్, వారిని అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి దివాకర్ రావు, వినోద్, తుడుంతెబ్బ నాయకులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన చైతన్య హనుమంత్ రెడ్డి దంపతులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,15 (తెలంగాణ పత్రిక):



మండల పరిధిలోనిఆరెగూడెం గ్రామానికి చెందిన ఓనవ వధువుకు శనివారం బిఆర్ఎస్ నాయకురాలు వెన్నెవరం చైతన్య హనుమంత్ రెడ్డి పుస్తె మట్టిలను బహుకరించారు. గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొడే బాల పోచమ్మ జగన్ కుమార్తె సుజాత వివాహంఆదివారం ఉన్నందున వారికి తన వంతు సహాయంగావేన్నవరం చైతన్య హన్మంత్ రెడ్డి దంపతులు. పుస్తె మట్టేలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆరెగూడెం మాజీ సర్పంచ్ పల్వంచ శేఖర్ నాయకులు. వేన్నవరం సత్తిరెడ్డి బోట్టే ఆంజనేయులు. చాకలి యేసయ్య. హనుమాద్రి మహేష్ గౌడ్. మెరుగు శ్రీను. బోట్టే పోచయ్య. ఏర్పుల సంజీవులు. తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్యను మెరుగుపరుచుకునే సదస్సు

వాజేడు (తెలంగాణ పత్రిక) నవంబరు 15.





వాజేడు మండల కేంద్రం లో వాజేడు గ్రామం లో వాజేడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో యువత విద్యను మెరుగుపరుచుకునే అవకాశాల గురించి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ లూర్థు రాజు గారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. విద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమం తప్పకుండా ప్రతిరోజు స్కూలుకు రావాలని చదువు పట్ల శ్రద్ధ కలిగి మంచిగా చదువుకోవాలని తెలియ చేశారు. ప్రతి విద్యార్థికి జీవితం లో లక్ష్యం ఉండాలని అది సాధించే వరకు పట్టుదలతో ఉండాలని తెలియ చేశారు. అలానే యువత మొబైల్ ఫోన్ లకు దూరం గా ఉండాలని మంచిగా చదువుకుని అందరూ మంచి స్థాయి లో ఉండాలని తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్కూలు ,విద్యార్థులు తొంబై మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ వెంకటాపుర కోఆర్డినేటర్ జి హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ భాస్కర్ , రమాదేవి, స్వరూప , ప్రసాద్ పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి గెలుపొందడంతో

**-కొడిమ్యాల కాంగ్రెస్ పార్టీ సంబరాలు**





కొడిమ్యాల నవంబర్.15 తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందగా కొడిమ్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు కొడిమ్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు సింగిరెడ్డి వినోద్ రెడ్డి, కొండగట్టు డైరెక్టర్ కొండూరి రాజేష్,వడ్లకొండ హన్మాండ్లు ప్రవీణ్, తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,విక్రమ్ గౌడ్, అభిలాష్, జమల్పురి నిఖిల్, చంద్రమోహన్ రెడ్డి, ముమ్మడి స్వామి, గంగయ్య, పర్లపల్లి ప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎలక్షన్ లో ఐదు స్థానాలు ఎమ్ఐఎమ్ఐ ఏ, గెలుపుకు పార్టీ నాయకులు సంబరాలు





బోధన్ పట్టణం తెలంగాణ దినపత్రిక : నవంబర్ 15.

బీహార్ ఎన్నికలో 5 స్థానాల్లో ఎమ్ఐఎమ్ఐ ఏ, పార్టీ విజయం పొందిన సందర్భంగా బోధన్ పట్టణం పార్టీ నాయకులు ఇలియాస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు. స్థానిక ప్రజలకు మిఠాయి పంచతు ఆనంద ఉత్సవంతో సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్ఐఎమ్ఐ ఏ, పార్టీ అధ్యక్షులు ఇలియాస్ మాట్లాడుతూ బీహార్ ఎలక్షన్లో ఐదు స్థానాల్లో గెలుపుకు హర్షం వ్యక్తం చేసినారు. ఈ గెలుపు అసదుద్దీన్ ఓవైసీ కష్ట ఫలితం అని కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గాని కౌన్సిలర్ల గాని తమ పార్టీ అభ్యర్థులు పోటీచేసి గెలుపు పొందుతారని. ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అహ్మద్ బిన్ మోసిన్, ఉమర్,మాజీ వాయిస్ ఛైర్మన్ హబీబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ అత్తర్, మాజీ కౌన్సిలర్ అఖిల్ ఫారూకి, ఎండి ఆదిల్, హాజీ బిల్డర్, సీనియర్ నాయకులు సాలాంచౌస్, ముస్తాక్ అహ్మద్, షేర్ ఖాన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ గార్డులు జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**-ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందున్న ఈ సిబ్బందికి మార్గదర్శకత సంక్షేమ ఆర్థిక సౌకర్యాలను అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం**

**-మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,15 (తెలంగాణ పత్రిక):






ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హెూమ్ గార్డ్ సిబ్బంది సంక్షేమార్థం అక్సిస్ బ్యాంక్ అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై, కార్యక్రమాన్ని సమీక్షించారు. హెూమ్ గార్డుల ఆర్థిక భద్రత, సామాజిక సంక్షేమం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, హెూమ్ గార్డులు జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటున్న ఈ సిబ్బందికి అవసరమైన సహాయం, మార్గదర్శకత మరియు సంక్షేమ కార్యక్రమాలను అందించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, భవిష్యత్ ప్రణాళికపై సరైన అవగాహన కలిగితే సిబ్బంది కుటుంబాలు మరింత స్థిరతను, భద్రతను పొందగలవని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు అందిస్తున్న రుణ పథకాలు, పొదుపు పథకాలు, బీమా సేవలు, పెన్షన్ ప్రయోజనాలు వంటి ఆర్థిక సౌకర్యాలను ప్రతి హెూమ్ గార్డ్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చిన్న చిన్న పొదుపులు కూడా భవిష్యత్తులో పెద్ద మార్పులకు దారి తీస్తాయని, కుటుంబ ఆర్థిక ప్రణాళికలో సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. హెూమ్ గార్డుల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు మరియు ఆర్థిక సలహా కార్యక్రమాలను చేపట్టేలా జిల్లా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అదనపు ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు ప్రజలకు మంచి సేవలను అందించాలంటే వారి సంక్షేమం కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఆర్ ఐ శైలందర్, ఆర్ ఎసై నరేష్ బ్యాంక్ అధికారులు, హెూం గార్డ్ సిబ్బంది రైటర్, శ్రావణ్ జిల్లా హెూమ్ గార్డ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పూర్వ ఉద్యమ మిత్రుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**కామ్రేడ్ శంకరన్న మిత్ర బృందం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, సిపిఐ ( ఎం ఎల్ ) జనశక్తి గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ రధసారథి కామ్రేడ్ శంకరన్న 1992 జూన్ 6 న అమరులై, నేటికి 33 సంవత్సరాల సందర్భంగా శంకరన్న నాయకత్వంలో పనిచేసిన అనేక మంది పూర్వ ఉద్యమ మిత్రులు శంకరన్నను యాది చేసుకోవడం కోసం, ఈ నెల 16 తేదీ ఆదివారం రోజు ఉదయం 9.30 గంటలకు కొత్తగూడ మండలం గాంధీ నగర్ శంకరన్న స్థూపం వద్ద, పూర్వ ఉద్యమ మిత్రుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉద్యమ సహచర మిత్రులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని, కామ్రేడ్ శంకరన్న మిత్ర బృందం మాజీ ఎంపీపీ ఈసం సమ్మన్న, దూదిమెట్ల వీరస్వామి (భీమన్న), మాద్రాజ్ వెంకన్న , విజయక్క, బండి పెద్ద కుమార్, సర్వపురం మాజీ సర్పంచ్ బాగ్యక్క, సల్లగురుగుల సంజీవ్, దూదిమెట్ల లింగన్న లు విజ్ఞప్తి చేశారు. శంకరన్న మైదాన ప్రాంత ఉద్యమాన్ని, ఫారెస్టు ఆదివాసి ఉద్యమాన్ని సమన్వయం చేస్తూ ఎంతో మందిని నాయకులుగా తయారు చేసిన మహా నాయకుడు శంకరన్న. ఆయన కృషి ఫలితంగా ఉద్యమంలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారనీ. అలాంటి గొప్ప నాయకున్ని స్మరించు కుందామని, మన పూర్వ ఉద్యమ మిత్రులు ప్రజా సంఘాల నాయకులు సకాలంలో హాజరై నివాళులు అర్పించి యాదిని పంచుకుందామని వారు కోరారు.

# స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా ఘనంగా జయంతి వేడుకలు

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 15





గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల తొలి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం వెంకటాపురం మండలం కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం నాయకులు పూనెం సాయి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ.నాడు బ్రిటిషర్లు అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధులు బీర్సా ముండా అని,తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్ష ముండా చిన్నవయసులోనే కన్నుమూసిన ,పది కాలాల పాటు అందరూ గుర్తు పెట్టుకునేలా బ్రిటిష్ వాళ్ళతో పోరాటం సాగించాడని గుర్తు చేశారు.ఆనాటి బ్రిటిష్ దాష్టికాల్ని ఎండగట్టి ఆదివాసులను సమీకరించి,వారిని చైతన్యవంతులను చేశాడని అన్నారు.ఆదివాసీల సమూహాన్ని ఏర్పాటు చేసి, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా బిర్సా ముండా పేరొందాడని కొనియాడారు.ఆదివాసీ ప్రతిఘటన ప్రమాదాన్ని గుర్తించిన బ్రిటీషు పాలకులు ఆయన్ను అరెస్టు అరెస్టు చేసి విషప్రయోగం చేసి హతమర్చారని తెలిపారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆదివాసీ హక్కుల కోసం కంకణం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరావు,పర్షిక మోహనరావు కార్యకర్తలు పర్షిక బాబురావు,వెంకటేష్,దిలీప్, రాజేష్, పార్థు,జస్వంత్, సబక సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 15(తెలంగాణ పత్రిక )



జహీరాబాద్ పట్టణం లోని డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలోశుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి ఆయన పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం కూడా జరుపుకుంటారు ఆయన భారతదేశానికి తొలి ప్రధాని స్వాతంత్ర్య సమరయోధుడు ఆయన 14 నవంబర్ 1889న అలహాబాద్ లో జన్మించారు భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర వచ్చిన తర్వాత తొలి ప్రధాని



అయ్యారు.ఆయన పండిట్ జీగా సుపరిచితులు రచయిత చరిత్రకారుడు కూడా భారతరత్న పురస్కార గ్రహీత పండిట్ జవహహర్ లాల్ నెహ్రూ గారి 136వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పిల్లలు నృత్యలతో అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దయనీయ పరిస్థితుల్లో హాస్టల్ విద్యార్థులు

**-వసతుల కల్పనపై వెంటనే చర్యలు తీసుకోండి: ప్రభుత్వనికి కంచర్ల రవి గౌడ్ డిమాండ్**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్15, తెలంగాణ పత్రిక



ప్రభుత్వ హాస్టళ్ల దయనీయ పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పట్టించుకోవాలని కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చలికాలం తీవ్రత పెరుగుతోందని, హాస్టల్ విద్యార్థులు దుప్పట్లు లేక వణికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గీజర్‌లు లేక ఉదయం స్నానం చేయడం సాధ్యం కావడం లేదని పక్కా భవనాల్లో హాస్టల్స్ ఏర్పాటు చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు.హాస్టళ్లలో గదుల తలుపులు, కిటికీలు సరిగా లేవని, బాత్రూంలు%-%టాయిలెట్లు కూడా ఆందోళనకర స్థితిలో ఉన్నాయన్నారు. "పేద కుటుంబాల పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో చదవడం బాధాకరమని. విద్యార్థులపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంకు నిదర్శనమని విమర్శించారు. బి ఆర్ఎస్ ఎల్లప్పుడూ విద్యార్థుల అండగా ఉంటుందని రవి గౌడ్ తెలిపారు. "తక్షణమే సమస్యలు పరిష్కరించాలి. లేదంటే రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపట్టాల్సి వస్తుంది" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హాస్టల్ విద్యార్థులకు అత్యవసరంగా దుప్పట్లు, గీజర్‌లు, మరియు మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వద్లూరి వేణు, ముధం అనిల్ గౌడ్, మార్గం కార్తికేయ, అరిసెల వినయ్, సంపత్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ లో ఎంఐఎం పార్టీ ఐదు సీట్లు గెలిచి సత్తా చాటింది

**ఝరాసంగం మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ**

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 15(తెలంగాణ పత్రిక)



బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అద్భుత విజయం సాధించింది అయితే ఎంఐఎం పార్టీ ఐదు సీట్లు గెలిచి సత్తా చాటింది ముస్లింలు అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం ప్రభావం చూపించింది 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన సీట్లనే ఇప్పుడు కూడా గెలిచింది దీంతో తమ కంచుకోటలను కాపాడుకున్నట్లు అయింది. కాగా కాంగ్రెస్ కంటే మెరుగైన ప్రదర్శనతో రాజకీయ వర్గాల్లో ఎంఐఎం చర్చనీయాంశమైంది. ఎన్నికల ఫలితాలపై తీర్పు స్పందించిన జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎట్టకేలకు పూర్తయిన తాత్కాలిక మట్టి రోడ్డు

**-గంభీరావుపేట లింగన్నపేట ప్రధాన రహదారి ప్రారంభం**

**-హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లింగన్నపేట మానేరు వాగులో తాత్కాలిక మట్టి రోడ్డు పనులు పూర్తయ్యాయి మూడు నెలలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న మండల ప్రజలు తాత్కాలిక మట్టి రోడ్డు పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ తొందరలోనే హై లెవెల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కోరుకుంటూ తాత్కాలిక మట్టి రోడ్డుకు పూర్తయ్యేందుకు కృషిచేసిన అధికారులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**రైతులకు రభి పంట బోనస్ వెంటనే ఇవ్వాలి. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు.**

హుజురాబాద్ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)



రైతులు పండించిన ప్రతి గింజను (వడ్లను) రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత రబీ సీజన్ లో రైతుల వద్ద వడ్లను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. మళ్ళీ రబీ సీజన్ ప్రారంభం అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి బోనస్ డబ్బుల గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని సంపత్ రావు మండిపడ్డారు. బహిరంగ మార్కెట్ లో ఎక్కువ ధర వున్నప్పటికీ 500 రూపాయల బోనస్ వస్తుందని చెప్పి రైతులు ప్రభుత్వానికి అమ్ముకున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని సంపత్ రావు తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పి 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని,రైతులకు సరైన సమయంలో ఎరువులను సరఫరా చేయడంలో విఫలమయ్యారని చురకంటించారు రైతు ప్రభుత్వం మాది అని చెప్పుకునే రేవంత్ రెడ్డి వీటిపైన స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు.రైతు ప్రభుత్వం అంటే రైతులను మోసం చేయడమేనా ఆని సంపత్ రావు ప్రశ్నించారు. వెంటనే గత రబీ పంటకు సంబంధించిన బోనస్ డబ్బులను రైతులకు ఇవ్వాలని,లేనట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని సంపత్ రావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.?

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటి మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం నవంబర్ 15 (తెలంగాణ పత్రిక):-




వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటి మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.అనంతరం హాస్పిటల్ నిర్వాహకులు మర్రి నిరంజన్ రెడ్డి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,నిర్వాహకులు తిరుమల్ రెడ్డి,మల్లా రెడ్డి,నాయకులు మధుసూదన్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నవంబర్ 15 తెలంగాణపత్రిక



దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వినోద జనార్ధన్ కుమారుడు శరత్ కుమార్ మౌనిక వివాహం గిర్ని బావి కనిష్క ఫంక్షన్ హాల్ లో జరగగా వారి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి . ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో పోలీసులు తనిఖీలు తుపాకీ స్వాదీనం



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 15(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు పట్టణంలోని భారత్ నగర్ కాలనీలో డీఎస్పీ సైదా నేతృత్వంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. జహీరాబాద్ సంగారెడ్డి సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది హాజరై కాలనీవాసుల సమాచారాన్ని సేకరించారు ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 32 బైకులు, 14 ఆటోలు రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు జహీరాబాద్ ప శివారులోని పరిశ్రమల్లో పని కోసం వచ్చే, గుర్తింపు కార్డు లేని వ్యక్తులకు అద్దెకు ఇవ్వకూడదని సూచించారు. మరోవైపు ఈ తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి ఎయిర్ గన్ దుప్పికొమ్ములను స్వాధీనం చేసుకున్నారు ఎస్సై వినయ్ కుమార్ కాశీనాథు వాటిని పోలీస్ స్టేషన్కు తరలించారు

## ప్రమాదానికి గురైన వారిని పరామర్శించిన ప్రణవ్

హుజురాబాద్ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మండలం తనుగుల క్రాస్ వద్ద ఎల్బాక గ్రామానికి చెందిన ఆటో ట్రాలీ బోల్తా పడిన ఘటనలో గాయపడ్డవారిని జమ్మికుంట పట్టణంలోని వరుణ్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..అనంతరం ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందజేయాలని డాక్టర్లను కోరారు. నంతరం సీనియర్ జర్నలిస్టు ను పరామర్శించిన ప్రణవ్. జమ్మికుంట పట్టణ వెలుగు రిపోర్టర్ కొలకాని రాజేందర్ తల్లి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, వారి వెంట కాంగ్రెస్ నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో వైభవంగా సాగిన ఉసిరి భోజనాలు

వీణవంక ప్రతినిధి, నవంబర్ 15 ( తెలంగాణ ప్రతినిధి).



వీణవంక మండల కేంద్రంలోని అతి పురాతన ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస సందర్భంగా ఉసిరి భోజనాలను భక్తులు ఘనంగా నిర్వహించారు.
అనంతరం భక్తులు ఉసిరి చెట్టు కింద కార్తీక మాసంలో భోజనాలు ఆచరించడం వల్ల విష్ణువు అనుగ్రహంతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహం ఉంటుందని, ఉసిరి చెట్టును సాక్షాత్తు విష్ణు రూపంగా భావించి, కార్తీక మాసంలో పూజలు చేయడం జరుగుతుందని, హిందువులు కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజు ఉసిరి పత్రాలు, కాయలతో స్నానమాచరిస్తారని, ఆరోగ్య రక్షకు ఉసిరి ఎంతో మేలు చేస్తుందని, ఉసిరి ఆరా మానవాళిని రక్షిస్తుందని, కార్తీక మాసంలో భక్తితో ఉసిరి భోజనాలను ఆచరించడం గొప్ప ఆధ్యాత్మికతను చాటుతూ, ఆరోగ్యవంతమైన జీవనాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉసిరి భోజనాలు ఏర్పాటు చేసిన భక్తులకు, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ గ్రంథాలయ58 వారోత్సవాలు సందర్భంగా రెండవ రోజు పుస్తకాల పర్యవేక్షణ

సంగారెడ్డి నవంబర్ 15 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....





జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు మరియు కార్యదర్శి గారి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఈరోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిదిగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు అంజయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పూర్వము నుండి నేటి వరకు పుస్తకాల ప్రాముఖ్యత, లభ్యత, ఉపయోగం, పఠన ఆసక్తి, ఒక పుస్తకానికి ఉండే ప్రాధాన్యత గురించి సమీక్ష వంటి అంశాలను వ్యక్త పరచడం జరిగింది. పుస్తక ప్రదర్శనలో బహు భాషా పుస్తకాలు అనగా తెలుగు,ఆంగ్లం, ఉర్దూ,హిందీ, తో పాటు దాతలు బహుకరించిన పోటీ పరీక్షల, సాహిత్యం, ఆయుర్వేదం,న్యాయ సంబందిత పుస్తకాలు ఉంచబడినవి వాటిని గ్రంథాలయ అధ్యక్షులు, పాఠకులు,సాహితీ మూర్తులు మరియు పాఠశాల బాల బాలికలు తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోబారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణముర్తి, నాగరాజు, తదితరులు హాజరయ్యారు.

## పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులుగా నియమించిన మొదటిసారి బోధన్ వచ్చిన సందర్భంగా ఘనంగా ఆహ్వానం పలికారు





తెలంగాణ తెలుగు దినపత్రిక బోధన్. నవంబర్. 15.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలానికి వస్తున్న బోధన ఎంఎల్ఏ ప్రభుత్వ సలహాదారులుగా నియమించిన మొదటిసారి వస్తున్న సందర్భంగా బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆచన్ పల్లి బైపాస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు అనంతరం టిడిపి కళ్యాణ మండపానికి చేరుకున్న ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి బోధ న్ మునిసిపల్ కు వచ్చినటువంటి 3.కొత్త వాహనాలకు కొబ్బరికాయ కొట్టి పూజ చేయడం అలాగే మున్సిపల్ కమిషనర్ మరియు డి ఈ సిబ్బందికి ప్రభుత్వం కేటాయించిన ఇట్టి వాహనాలను చాలా జాగ్రత్తగా వాడలా ని మరియు అలాగే డంపింగ్ కోసం తీసుకువచ్చిన వాహనానికి డ్రైవర్ తో పాటు మరొక వ్యక్తి కూడా కేటాయించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది అలాగే బోధన్ సబ్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ వివరించడం జరిగింది అనంతరం ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడుగా కేటాయించిన సందర్భంగా బోధన్ లో ఆయనకు ఘనంగా సన్మానం చేయడం తరువాత ప్రైవేట్ విద్యాసంస్థల జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్ కుమార్ ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్ మరియు అలాగే బోధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే గారికి గజమాలతో సత్కరించడం జరిగింది

## జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయానికి అభినందనలు.

కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి.

కోదాడ: నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సాధించిన సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి శనివారం వారి నివాసం నందు ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల మెజారిటీతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీటు గెలుచుకోవడం అభినందనీయమని. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచిందని. అలాగే ఈ విజయం తోడ్పాటుకు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అధిక మెజార్టీకి ఎన్నికల ప్రచారానికి గడపగడపకు ప్రచారం నిర్వహించి అత్యధిక మెజార్టీ విజయానికి చేసినటువంటి కృషి పట్ల హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ నిచ్చిన జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి పదంలో నడిపించాలని కోరుతూ నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో నియోజకవర్గ ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, ఇర్ల నరసింహారెడ్డి, కుక్కడపు సైదులు, కుక్కడపు నాగరాజు, మందుల నాగయ్య, రాజారాం, షేక్ హసన్ అలీ, వంగవీటి గురునాథం మరియు తదితరులు పాల్గొన్నారు

## నచ్చిన వారికే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం

మైనార్టీ గురుకులంలో సీనియర్‌ను పక్కనపెట్టి జూనియర్‌కు ఉద్యోగం కట్టబెట్టిన అధికారులు
-నిబంధనలకు విరుద్ధంగా నియమకం
-ఏడాది పాటు న్యాయం కోసం సీనియర్ ఉద్యోగి పోరాటం
-మంత్రి ఆదేశించినా ఉద్యోగం ఇవ్వకుండా అధికారులు కాలయాపన

గొల్లపల్లి నవంబర్ 15 తెలంగాణ పత్రిక



జిల్లాలోని జగిత్యాల జిల్లా కేంద్రం లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో సీనియర్‌ను పక్కన పెట్టి జూనియర్‌కు ఉద్యోగం ఇవ్వడం పట్ల సీనియర్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి అన్యాయం జరగడంతో ఏడాది కాలంగా బాధితుడు కార్యాలయం చుట్టూ న్యాయ పోరాటం చేస్తున్నాడు. అక్రమంగా ఉద్యోగం సాధించిన వారిపై చర్యలు తీసుకుని అదే ప్లేస్‌లో తనకు ఉద్యోగం ఇప్పించాలని జిల్లా, రాష్ట్రస్థాయి కార్యాలయాల చుట్టూ ఏడాది కాలంగా తిరుగుతున్నాడు. మంత్రికి విన్నవించగా మంత్రి స్పందించి సదరు బాధితునికి న్యాయం చేసి ఉద్యోగం ఇప్పించాలని ఆదేశించినప్పటికీ వారు చేసిన తప్పిదంతో సీనియర్ ఉద్యోగికి ఉద్యోగం ఇవ్వలేక,భవిష్యత్తులో ఖాళీ ఏర్పడితేనే ఉద్యోగం ఇస్తామని కాలయాపన చేస్తూ బాధితునికి అన్యాయం చేయడంతో విసిగి వేసారిన బాధితుడు విలేకరులతో తన గోడు వెల్లబోసుకున్న వైనం జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గొల్లపల్లి మండలం లోని భీంరాజ్‌పల్లికి గ్రామానికి చెందిన తొగిటి గణపతి మెట్‌పల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా మూడు సంవత్సరాల 7 నెలలు విధులు నిర్వహించాడు. ఆ పాఠశాలకు గత సంవత్సరం రెగ్యులర్ ఉపాధ్యాయుడు రావడం వల్ల గణపతిని విధుల నుంచి తొలగించారు. అదే సమయంలో జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల జగిత్యాల బాయ్స్-1లో పీజీటీ తెలుగు ఉపాధ్యాయులు జేఎల్‌గా ప్రమోట్‌అయినందున ఖాళీ ఏర్పడింది. దానికి హెడ్ ఆఫీస్ రూల్స్ ప్రకారం జిల్లాలో మైనార్టీ పాఠశాలల్లో పనిచేసిన వారిని సీనియార్టీ ప్రతిపాదికన భర్తీ చేయాల్సి ఉంటుంది. కానీ అప్పుడు ఆర్ఎల్‌సీగా విధులు నిర్వహించిన దాసరి రాజేందర్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి చిత్రు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రెండు సంవత్సరాల సీనియార్టీ కలిగిన సుదర్శన శర్మను నియమించుకున్నారని బాధితుడు వాపోయారు. అదే సమయంలో అదే పాఠశాలలో నియమించిన ఆర్ట్ టీచర్ నియమకం కూడా వారికి నచ్చిన వారికే ఇవ్వడం జరిగిందని వాపోయారు. అట్టి ఆర్ట్ ఉద్యోగానికి గతంలో కోరుట్ల మైనార్టీ పాఠశాలలో పనిచేసిన చంద్రశేఖర్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడంతో పై అధికారులు ఎంక్వైరి జరిపి అతన్ని విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. కానీ ఆర్ఎల్‌సీ దాసరి రాజేందర్ అదే వ్యక్తిని తిరిగి టీచర్‌గా నియమించుకున్నారు. ఈ అక్రమ నియమకాలపై ఆరు నెలల క్రితమే జిల్లా మైనార్టీ సంక్షేమాధికారికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు. ఆగస్టు నెలలో ఆర్టీఏ కింద దరఖాస్తు చేసుకున్నా జిల్లాస్థాయి అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వాపోయారు. రాష్ట్రస్థాయి అధికారులను కలిసి న్యాయం చేయాలని విన్నవించగా జిల్లా మైనార్టీ అధికారికి మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆలస్యం కావడంతో అప్పటి మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిశానని, వెంటనే స్పందించిన మంత్రి సీనియర్టి ఉన్న గణపతిని ఉద్యోగంలో నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ నెల రోజులు గడిచినా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఖాళీ ఏర్పడితే తప్ప ఉద్యోగం ఇవ్వలేమని నిర్లక్ష్యంగా అధికారులు సమాదానం చెబుతున్నారని వాపోయారు. దీనిపై పరిశీలించి తప్పుడు మార్గంలో నియమించబడిన వారిని తొలగించి అట్టి ఉద్యోగాల్లో రెండింటికి అర్హత ఉన్న నాకు ఏదైనా ఒక ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. గత సంవత్సరం కాలంగా ఉద్యోగం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని, అట్టి ఉద్యోగం నాకు ఇవ్వకుండా నన్ను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసిన ఆర్ఎల్‌సీ దాసరి రాజేందర్, డీఎండబ్ల్యూవో చిత్రులపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గము

**హుజూర్ నగర్ ప్రత్యేక లోక్ అదాలత్ లో 93 కేసులు పరిష్కారం**
**నిందితులు నేరాలను అంగీకరించడంతో రూ.1,77,100/- జరిమానా**
**ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా**

**సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): నవంబర్15**





సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు,,సివిల్ కేసులు మొత్తం 93 కేసులు రాజీ కాగా వాటిని కొట్టివేస్తూ న్యాయమూర్తులు తీర్పులు వెలువరించారు. వివిధ కేసులలో నిందితులు న్యాయమూర్తుల ఎదుట తమ తమ నేరాలను అంగీకరించడంతో 1,77,100/- రూపాయలను జరిమానా గా విధించి అట్టి జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నిందారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి దోషా కాదా అని తేల్చడానికి సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియను కొనసాగించవలసి ఉంటుందని అందువల్ల న్యాయస్థానంలో కేసులలో తీర్పులు వెలవడడానికి కాలయాపన జరుగుతుందన్నారు. ఒక వ్యక్తి మీద నిందారోపణ రుజువైతే తప్పా శిక్షించడం సాధ్యం కాదన్నారు. ఏడాదికి ఏడాది కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటం అందుకు అనుగుణంగా జడ్జీల సంఖ్య న్యాయ శాఖ సిబ్బంది సంఖ్య పెరగకపోవడం కూడా పెండింగ్ కేసుల భారం పెరగడానికి ముఖ్య కారణమైందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి త్వరితగతిన సత్వర న్యాయం పొందడానికి లోక్ అదాలత్ లే శరణ్యమన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడడం మూలంగా కక్షిదారుల సమయం,డబ్బు ఆదా కావడంతో పాటుగా కక్షిదారుల మధ్య కక్షలు కార్పన్యాలు వైదొలగి స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు.కేసును కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారుడు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడం మూలంగా తిరిగి పొందవచ్చునన్నారు. అలాగే రాజీపడిన కేసులలో అప్పీలు చేసుకునే అవకాశం లేదని లోక్ అదాలత్ తీర్పే అంతిమమైన తీర్పుని న్యాయమూర్తులు వివరించారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, శ్రీను నాయక్, పిడమర్తి చంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, రామినేని వెంకటేష్, భూక్య నాగేశ్వరరావు, వట్టికూటి అంజయ్య, అడవి రాముడు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**





**తుర్కయంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక):-**

నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలోని రాగన్న గూడలో ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శనివారం ప్రారంభించారు.హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.పట్నం ప్రజలతోపాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలని సూచించారు.అనంతరం హాస్పిటల్ నిర్వాహకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి,ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్,తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్,కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ,మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,మాజీ కౌన్సిలర్ కోషిక ఐలయ్య,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఓబీసీ చైర్మన్ సుబ్బారు పాండు,హాస్పిటల్ నిర్వాహకులు అభిలాష్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీశైలం,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెండాలపాడు బ్యాంబో క్లష్టర్ నందు ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 15, తెలంగాణ పత్రిక.**



అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో బ్యాంబో క్లష్టర్ నందు బ్యాంబో క్లష్టర్ కమిటీ వారి ఆధ్వర్యంలో చంద్రుగొండ ఎంపిడిఓ అశోక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్ గారు, బ్యాంబో క్లష్టర్ చైర్మన్ వీసం నాగభూషణం,ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రోహిత్ పంచాయతీ వర్కర్స్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా బిర్సా ముండా 151 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు బిర్సా ముండాను ఉద్దేశించి మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనకు మరియు భూ దోపిడీకి వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని ఏకత్రం చేసి పోరాడిన గొప్ప యోధుడు, గిరిజనులు దేవుడిగా పూజించే భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి

**ముస్తాబాద్ నవంబర్ 15(తెలంగాణ పత్రిక )**



ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన బద్ది జయసింహారెడ్డి(65) తండ్రి మల్లారెడ్డి అనే రైతు శుక్రవారం రోజు ఉదయం 11.00 గంటలకు పొలం పనుల గురించి పొలం వద్దకు వెళ్లి పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు బోర్ మోటార్ వైర్ తగలడంతో కరెంటు షాక్ వచ్చి అక్కడికక్కడే చనిపోయాడని మృతుని కొడుకు బద్ది భానుచందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.

## ములకలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వసతి గృహము నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**-3.25 కోట్ల వ్యయం తో బాలురు జిం2 వసతి గృహం నిర్మాణం**
**-కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్న స్థానిక ఎమ్మెల్యే**

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 15, తెలంగాణ పత్రిక.**





ములకలపల్లి లో 3.25 కోట్ల రూపాయల వ్యయం తో బాలురు వసతి గృహ నిర్మాణంని శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే . ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేపట్టారు. అదేవిధంగా నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంని ప్రారంభోత్సవం చేశారు, అనంతరం మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాము వారి ఆధ్వర్యంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు, ములకపల్లి రైతువేదిక లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ చేకులను లబ్ధిదారులకు పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ , మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి , మాజీ సర్పంచ్ కారం సుధీర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**-రైతు వేదికలో మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు**



## అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జయంతి వేడుకలు

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 15, తెలంగాణ పత్రిక.**



అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ ,కో-ఆపరేషన్ టెక్స్టైల్స శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు అన్నపురెడ్డిపల్లి మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించాన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ అన్నపురెడ్డిపల్లి మండలం ప్రధాన సెంటర్లో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం బాణాసంచే కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు బానోతు భీముడు ఎస్ సి ఎల్ మండల అధ్యక్షులు యాద వెంకన్న కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య రంజాన్, వెంకన్న, దారా ప్రదీప్ కృష్ణ, దోసపాటి శంకర్రావు, పుల్లారావు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం



**మల్లాపూర్ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం సిర్పూర్ గ్రామం నందు ఉద్యాన, వ్యవసాయ సహకార శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఉద్యాన విస్తరణ అధికారి శ్రీలత మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో లోహియా కంపెనీ ప్రతినిధులు, ఉద్యాన విస్తరణ అధికారులు, సహకార సంఘాల సీఈఓ గారు పాల్గొన్నారు.

## నర్సింహపురం లో లక్ష దీపోత్సవం

**గ్రామ దేవతలకు అభిషేకాలు**
**చైర్మన్ కొండా లక్ష్మయ్య**

**మోతె నవంబర్ 15 తెలంగాణ పత్రిక**



మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో గ్రామ దేవతలకు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని రామాలయం దేవాలయం చైర్మన్ కొండా లక్ష్మయ్య చెప్పారు లక్ష దీపోత్సవం శనివారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా గ్రామ దేవతలకు గంగ జలం తో అభిషేకం చేసి గ్రామంలో ఉన్న గంగాదేవి బ్రిడ్జి మైసమ్మ బొడ్రాయి వంటివంటి దేవాది దేవతలకు పసుపు కుంకుమలు పువ్వులు పాల కాయలు నైవేద్యములు సమర్పించి గ్రామంలో చిన్న పెద్దలు కుల మతాల కు అతీతంగా ప్రతి ఒక్కరు బ్యాండ్ భాజాలతో వీధులన్నీ కలియతిరిగి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం లక్షదీపాల తో అభిషేకం చేసి దేవాది దేవుళ్లకు మహిమ పరిచారు జల బిందెలతో అభిషేకం నిర్వహించడం జరిగింది అనంతరం గ్రామ ప్రజలందరికీ అన్న దానం చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కొండ లక్ష్మయ్య మాజీ యం పి పి శీలం ఉమా , సునీత గ్రామస్తులు కమిటీ సభ్యులు గ్రామ దేవాలయం అర్చకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి



**నర్సంపేట నవంబర్ 15 తెలంగాణపత్రిక**

దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వినోద జనార్ధన్ కుమారుడు శరత్ కుమార్ చౌల్లపల్లి గ్రామనికి గ్రామానికి చెందిన అల్లం అశోక్ కూతురు మౌనిక ల వివాహం గిర్ని బావి కనిష్క ఫంక్షన్ హాల్ లో జరగగా వారి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి . ఈ కార్యక్రమంలో దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ . పెంచాల సతీష్ .వర్కింగ్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల సమస్యల పరిష్కారానికి ఏకమవ్వాలి: జిల్లా నాయకుల పిలుపు




తెలంగాణ పత్రిక నవంబర్ 15:

వనపర్తి జిల్లా మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరులోని మత్యపారి శ్రామిక సహకార సంఘం భవనంలో మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా టిఎంకెఎంకేఎస్ జిల్లా అధ్యక్షులు గొడుగు బాలయ్య మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం తగు నిర్ణయాలు రాష్ట్ర కమిటీ తీసుకుంటుందని అందుకు అనుగుణంగా నవంబర్ 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వర్షాకాలం పూర్తి అయిపోయిన కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేయలేదు అటు నగదు బదిలీ కూడా చేయలేదు దాంతో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను విస్మరించినట్లు అయింది చెరువులలో చేప పిల్లలు వదిలే సమయం కూడా అయిపోయింది కావున ప్రభుత్వం ప్రతి మత్స్య సొసైటీకి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము పోస్టర్ విడుదల చేసిన కార్యక్రమంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు గొడుగు బాలయ్య, సంఘం గౌరవాధ్యక్షులు మేకల ఆంజనేయులు, నాయకులు సి.కురుమూర్తి, సి.భీముడు, కె.ఆనందు, జి.ఎల్లయ్య, సి.మహేష్, ఎస్.మనోహర్, పి.లక్ష్మయ్య, జి.పెద్దదానయ్య, కె.ఎల్లయ్య, మొగిలి, జి.భాను, ఎస్.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు - సుధీర్

ఎలిగేడు, నవంబర్15, (తెలంగాణ పత్రిక) -



ఎలిగేడు మండల్, సుల్తాన్ పూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దలి సుదీర్, పోలీస్ వారి కథనం ప్రకారం పెద్దలి సుధీర్ పురుషోత్తం వయసు 50 సంవత్సరాలు చొప్పదండి గ్రామానికి చెందిన పెద్దల్లి సుధీర్ వృత్తిరీత్యా గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నందు ఎలక్ట్రీషన్ గా పనిచేయుచున్నాడు. రోజు లాగానే శనివారం ఉదయం 7 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి గర్రెపల్లి లోని హాస్టల్ కు వెళుతుండగా మార్గమధ్యంలో సుల్తాన్ పూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ ముందుగా రోడ్డుపై తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నెంబర్౦225920 గల ట్రాక్టర్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొనగా ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందినాడు. భార్య పెద్దలి ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

## గో రక్షణ ప్రతి హిందువు కర్తవ్యం బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వైఎస్ఆర్

-మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్
నవంబర్ 15 తెలంగాణ పత్రిక



సనాతన హిందూ ధర్మంలో సకల దేవతలకు నెలవు గోమాత అంతటి పవిత్ర గోవును అక్రమంగా వాదించేందుకు అనునిత్యం వందల సంఖ్యలో వాహనాలలో తరలింపుపై నిఘా పెట్టి అరికట్టాల్సిన రాజ్య వ్యవస్థల అలసత్వం వల్ల పేట్రేగిపోతున్న ముఠాలను అనునిత్యం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడ్డుకుంటున్న గో రక్షణ దళాలకు అండగా ప్రతి హిందువు జాగృతమవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి శనివారం ఘట్కేసర్ టోల్ గేట్ వద్ద లారీలలో అక్రమంగా తరలిస్తున్న గోవులను గోరక్ష సేవకులతో కలిసి అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించి వాటిని గోశాలలకు తరలించడం జరిగింది.



# బాల్యదశను మాయం చేస్తున్న మాయదారి సెల్ ఫోన్..!

-చిన్నపిల్లలపై తీవ్ర ప్రభావం...
-మానసిక సమస్యలతో సతమతమవుతున్న చిన్నారులు
-బయటకు వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహిస్తే మేలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 15

చందమామ రావే... జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. గోరుముద్ద తేవే అంటూ చిన్నపిల్లలకు లాలి పాటలు పాడుతూ గోరుముద్దలు తినిపించే రోజులు పోయి ఉదయం లేచింది మొదలుకొని రాత్రి పడుకునే వరకు సెల్ ఫోను చూపిస్తూ తినిపించటం మొదలు పెట్టడమే చిన్నపిల్లలకు పెద్ద శాపంగా మారుతుంది. చిన్నపిల్లలు సెల్లు లేనిదే నిమిషము ఉండలేని పరిస్థితి నెలకొంది. రాత్రి పడుకునే ముందు కూడా సెల్ ఫోను లేనిదే నిద్ర పట్టడం లేదంటే ఫోన్ కు ఎంత కనెక్ట్ అయ్యామో పెద్దగా చెప్పనక్కర లేదు. దీంతో చిన్నపిల్లల ఎదుగుదల పై తీవ్ర ప్రభావం పడుతుంది. చిన్నపిల్లలను బయటకు వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహిస్తే సెల్ ఫోనుకు దూరమయ్యే అవకాశాలుంటాయి.

**-పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం..**

సెల్ ఫోన్, స్మార్ట్ ఫోన్ డిజిటల్ పరికరాల వలన చిన్న పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో చిన్నారుల్లో మానసిక సమస్యలతో చదువులో వెనుకబడిపోతున్నారు.

**-సెల్ ఫోన్తో కంటి సమస్యలు**

సెల్ పోన్ అధికంగా వాడడం వలన చిన్నపిల్లలకు కంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. ఏ పిల్లలను చూసిన కంటి అద్దాలు పెట్టుకొనే కనబడుతున్నారు.

**-ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై...**



సెల్ఫోన్ విచ్చలవిడిగా వాడడం వలన పిల్లలు యువకులు ఆన్లైన్ గేమ్ లకు బానిసలై లక్షల రూపాలు పోగొట్టుకుని జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు.

**-ఆన్లైన్ గేమ్ లపై నిషేధం విధిస్తే మేలు...**

పిల్లల భద్రత దృశ్య ఆన్లైన్ గేమ్ లను నిషేధిస్తే కొంతమేర సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించవచ్చని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

**-మైదానం వైపు ప్రోత్సహిస్తే...**

పిల్లలను మైదానం వైపు ప్రోత్సహిస్తే బాగుంటుంది. మైదానంలో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుకోవాల్సిన పిల్లలు యువకులు , సెల్ ఫోన్ లో బందీలుగా మారుతున్నారు. చివరికి పాఠశాలల్లో హెరీంవర్క్ ఇస్తే గూగుల్ పై ఆధారపడుతున్నారు. దీంతో సృజనాత్మకతను కోల్పోతున్నాయి.

**-తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తే మేలు...**

తల్లిదండ్రులు పిల్లల గురించి చరిత్ర వహిస్తే మేలు జరిగే అవకాశం ఉంది. సెల్ ఫోన్ వలన కలిగే అనార్థాల గురించి పిల్లలతో తరచూ చర్చిస్తూ పాఠశాల నుండి ఇంటికి రాగానే దగ్గరుండి హెూంవర్క్ చేయించాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్ వాడకపోతే మంచిది.

ఉండాలి.






# పాత్రికేయ వృత్తి సమాజానికి దిక్సూచి - నిజాన్ని నిగ్గు తేల్చే గళం..

కామారెడ్డి, నవంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

పాత్రికేయం అనేది కేవలం ఒక వృత్తి కాదు, ఇది ఒక మహత్తర బాధ్యత, సమాజానికి దిక్సూచి, ప్రజల గొంతుక. సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, నిజాన్ని నిగ్గు తేల్చి ప్రజలకు అందించే పవిత్ర కార్యం ఇది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయం అనేది నాల్గవ స్తంభంగా గుర్తింపు పొందింది, ఇది పాలకులను నిలదీసి, ప్రజలకు సేవ చేసేలా పర్యవేక్షిస్తుంది. నేటి డిజిటల్ యుగంలో సమాచారం చేరవేయడంలో విప్లవాత్మక మార్పులు వచ్చినా, పాత్రికేయ విలువలు, దాని ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదు సరికదా మరింత పెరిగింది.

**పాత్రికేయం - సమాచార వారధి**

పాత్రికేయులు ప్రపంచంలో, దేశంలో రాష్ట్రంలో, స్థానికంగా జరిగే సంఘటనలను ప్రజలకు తెలియజేస్తారు. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సామాజిక అంశాలు, క్రీడలు, వినోదం - ఇలా ప్రతి రంగంలోని వార్తలను సేకరించి, నిష్పక్షపాతంగా అందించడం వారి కర్తవ్యం. ఒక సంఘటన జరిగినప్పుడు, దాని వెనుక ఉన్న కారణాలను విశ్లేషించి, దాని ప్రభావాలను అంచనా వేసి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలి. తద్వారా ప్రజలు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, సమాజంలో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకోవడానికి వీలవుతుంది.



**ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం**

ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం చాలా ముఖ్యం. పాత్రికేయులు ప్రభుత్వ విధానాలను, నిర్ణయాలను నిశితంగా పరిశీలిస్తారు. అవినీతి, అక్రమాలను బయటపెట్టి, అధికారులను, పాలకులను ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చేస్తారు. ఒకవేళ ప్రభుత్వం తప్పుదారి పడితే దానిని ప్రశ్నించి ప్రజల దృష్టికి తీసుకువస్తారు. దీనివల్ల ప్రభుత్వాలు సరైన మార్గంలో నడవడానికి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా పాత్రికేయం ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కవచంలా పనిచేస్తుంది.

**సవాళ్లు - బాధ్యతలు**

నేటి ఆధునిక కాలంలో పాత్రికేయం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుదలతో తప్పుడు వార్తలు పుకార్లు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ వాతావరణంలో నిజాన్ని వాస్తవాన్ని గుర్తించి ప్రజలకు తెలియజేయడం పాత్రికేయులకు పెద్ద సవాలు. ఆర్థిక ఒత్తిళ్లు, రాజకీయ జోక్యం, కొన్నిసార్లు ప్రాణాలకు ముప్పు వంటి పరిస్థితులు కూడా పాత్రికేయులను వెంటాడుతున్నాయి. అయితే ఈ సవాళ్ల మధ్య కూడా పాత్రికేయులు తమ వృత్తి ధర్మాన్ని నిలబెట్టుకోవాలి. నిష్పక్షపాతంగా, ధైర్యంగా, నిజాయితీగా వార్తలను అందించడం వారి ప్రథమ కర్తవ్యం. కేవలం సంచలనం కోసం కాకుండా, సామాజిక బాధ్యతతో వార్తలను ప్రచురించాలి. ప్రజల నమ్మకాన్ని, విశ్వసనీయతను కాపాడుకోవడం పాత్రికేయ వృత్తికి జీవం పోస్తుంది. పాత్రికేయం అనేది కేవలం సమాచారం అందించే సాధనం మాత్రమే కాదు, ఇది సమాజాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మాధ్యమం. ఇది ప్రజలను చైతన్యపరుస్తుంది, ఆలోచింపజేస్తుంది, సరైన మార్గంలో నడవడానికి ప్రేరేపిస్తుంది. పాత్రికేయ విలువలను కాపాడుకుంటూ, నిజాన్ని నిర్భయంగా ప్రజలకు అందించే ప్రతి పాత్రికేయుడు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాడు. అందుకే, పాత్రికేయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, ఒక నిబద్ధతతో కూడిన సేవగా భావించి ముందుకు సాగాలి.

# ఇస్లాంపూర్ లో విషాదఛాయలు

-స్కూల్ ఫీజు కట్టి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి,
-తండ్రికి, కొడుకు కు గాయాలు.

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,15 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా, జాతీయ రహదారి 44 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన భార్య మృతిచెందగా, భర్త, కుమారుడు ఇద్దరికి గాయాలైన సంఘటన ఇస్లాంపూర్ గ్రామంలో విషాదాయ ఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి తన కుమారుని స్కూల్ ఫీజు కట్టి ఇంటికి వస్తుండగా దంపతులు ప్రయాణిస్తున్న బైక్ను వెనుక నుంచి కంటైనర్ లారీ ఢీకొన్న ఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందిన దుర్ఘటన శనివారం చోటుచేసుకుంది. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన పాటి చందూ, తన భార్య పాటి లక్ష్మీ, కుమారుడు తనయ్ (6) తో కలిసి మాసాయిపేట మండలం రామంతాపూర్లోని జాన్ స్కూల్కు వెళ్లి ఫీజు కట్టి తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఇదే సమయంలో వెనుకనుంచి వచ్చిన కంటైనర్ లారీ బైక్ను ఢీకొనడంతో పాటి లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. పాటి చందూకు తలకు తీవ్రమైన గాయాలు, చిన్నారి తనయ్కు కూడా గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆపద్భాందవుడు, అందరివాడు, పిలిస్తే పలికే నాయకుడు ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ జంగం రమేష్ మాట్లాడుతూ ఈ ప్రమాదం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించిందని, గాయపడిన వారి చికిత్స కోసం అవసరమైన సహాయం అందిస్తున్నామని తెలిపారు.




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఘనంగా శ్రీ భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**గూడూరు,అయోధ్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**





మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు, గూడూరు పరిధిలోని అయోధ్యాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో శ్రీ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలను, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పుట్టిన తేదీ: నవంబర్ 15, 1875. ఈ తేదీని గౌరవిస్తూ, 2021 నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం, నవంబర్ 15ను జన్‌జాతీయ గౌరవ్ దివస్ గా (గిరిజన గౌరవ దినోత్సవం) జరుపుకోవాలని ప్రకటించింది. ?పోరాటం: బ్రిటీష్ వలస వాదులు గిరిజనుల అటవీ, భూమి హక్కులను కాలరాసి, అధిక పన్నులు వసూలు చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తన ప్రజలను చైతన్యపరచి, ఐకమత్యంగా పోరాడేలా స్ఫూర్తినిచ్చారు. బిర్సాయిత్ మతం : ఆదివాసీ తెగలను సంఘటితం చేయడానికి అలాగే వారి సంస్కృతిని కాపాడటానికి ఆయన 'బిర్సాయిత్' అనే ప్రత్యేక మతాన్ని స్థాపించారు.గౌరవం: భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఆయన చేసిన సేవకు గుర్తుగా, భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఈ గౌరవాన్ని పొందిన ఏకైక గిరిజన నాయకుడు బిర్సా ముండా అని, ఆయన జీవితం మొత్తం 25 సంవత్సరాలు నిలిచిపోయిందని, ఆయన చరిత్రను విద్యార్థులకు తెలియజేస్తూ అయోధ్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి ఎంఈఓ. జింజిరాల రవి కుమార్ బిర్సా ముండా చిత్రపటాన్ని పూలమాలతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గింజరాల రవికుమార్, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సదాశివ, శ్రీనివాస్, శరత్ బాబు, శ్రీధర్, అనిల్, సులోచన, టి. సంధ్యారాణి, ఇ. సంధ్యారాణి, జి.వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్, షాహిద్ అలీ, జగదీశ్వర్, లక్ష పతి, శ్రీనివాస్, రమాదేవి, రాణి వెంకటయ్య, పవన్, చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను అభినందించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:-జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుమారు 25వేల భారీ మెజారిటీతో గెలుపొందిన,నవీన్ యాదవ్, ను,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అభినందించారు.శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ యూసఫ్ గూడ లోని,నవీన్ యాదవ్, స్వగృహంలో ఆయనను,కొత్వాలతో, పాటు పలువురు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు శాలువ బొకేలతో సన్మానించారు.ఆయనను అభినందించారు.మంత్రి పొంగులేటిని కలిసిన కొత్వాల, శనివారం సెక్రటేరియట్లో,రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ని,కొత్వాలతో, పాటు కాంగ్రెస్ నాయకులు కలసి,నవీన్ యాదవ్, విజయంలో ప్రధాన బాధ్యత వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.,పొంగులేటిని, శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,వై వెంకటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ రేట్ ఎదుట నిరసన

**వాంకిడి, నవంబర్ 15 (తెలంగాణ పత్రిక):**





కొమురం భీం జిల్లా పత్తి రైతులు తమ సమస్యలపై శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కి ఆసిఫాబాద్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్యాం నాయక్ రైతులకు మద్దతు పలికారు. అనంతరం కలెక్టరేట్‌ను ముట్టడి చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, రైతులు, రాజకీయ పార్టీల నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రైతుల హక్కుల పోరాట సమితి కన్వీనర్ బొట్టుపల్లి జయరాం, కాంగ్రెస్ నాయకుడు ముండే దీపక్ మాట్లా డుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకో వచ్చిన కిసాన్ యాప్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరానికి 7 క్వింటాళ్ల నిబంధనను తొలగించాలని కోరారు. తేమ శాతం పరిమితిని 12 నుంచి 20 శాతం వరకు పెంచాలని సూచించారు. దళారి వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని కోరారు. గ్రేడర్ల నియామకంలో ఆంధ్రప్రదేశ్ వారికి కాకుండా తెలంగాణ స్థానికులను నియమించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జిల్లా మండల కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం-ఒడితల ప్రణవ్

**-నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**-మంత్రి తుమ్మలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్**

**-హుజూరాబాద్ అభివృద్ధి మా బాధ్యత**

**-కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( నవంబర్ 15)**





రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒడితల ప్రణవ్ తెలిపారు.రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజున కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తెలియజేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజున కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో 79లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించే కార్యాలయ భవనానికి, ప్రహరీ గోడకు ఒడితల ప్రణవ్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని, మార్కెట్ లోకి వచ్చే రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గతంలో ఇదే వ్యవసాయ మార్కెట్ కు పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డారని, ఎమ్మెల్సీగా, విప్ గా ఉండి కనీసం పాలక వర్గాన్ని కూడా బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయలేక పోయారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత త్వరితగతిన జమ్మికుంట, హుజూరాబాద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ లకు పాలకవర్గాలను నియమించి నిధులు కేటాయిస్తున్నామని ఇదే పని చేసే ప్రజాప్రభుత్వ పనితీరుకు నిదర్శనమనీ ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ ఝాన్సీరాణి వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ముదిరాజ్ కార్తీక మాసం వనభోజన ఉత్సవం



**కోదాడ: నవంబర్ 15 (తెలంగాణ పత్రిక)**

పురూరవ వంశ క్షత్రియ పాండవకుల ముదిరాజ్ సంఘం వన భోజనం ఉత్సవ కార్యక్రమాన్ని 16 వ. తారీకు ఆదివారం సింగారం రోడ్ రామ్ రెడ్డి పాలెం మామిడి తోటలో కోదాడ పట్టణ ముదిరాజ్ సంఘం కార్తీక మాస వనభోజన ఉత్సవ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ కార్తీక మాసంలో ఏర్పాటు చేసినటువంటి వన భోజన ఉత్సవ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆటపాటలతో సరదాగా కుటుంబ సమేతంగా ఐక్యమత్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ ముదిరాజ్ నియోజకవర్గ కన్వీనర్ మునీ శ్రీనివాస్, మరియు ముదిరాజ్ సంఘ జిల్లా సెక్రటరీ నాయిని మల్లయ్య, సంఘం పెద్దలు సారగండ్ల సత్తయ్య, అల్లి వీరబాబు, మునీ మట్టయ్య, కంటూ నాగర్జున, కాకి సీతారాం మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం కార్యకర్త కిష్టా గౌడ్ మృతికి సంతాపం తెలిపి నివాళి అర్పిం చిన పార్టీ నాయకులు,

**బోధన్ పట్టణం :తెలంగాణ దినపత్రిక: నవంబర్ 15.**



బోధన్ పట్టడానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త కిష్టా గౌడ్ అనారోగ్యంతో నిన్న జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన సందర్భముగా ఆయన అంతిమ నమస్కారాలు బోధన్ పట్టణంలోని గంజి ప్రాంతంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప, వెంకట్ రాములు, బోధన్ ఏరియా నాయకులు శంకర్ గౌడ్, వై గంగాధర్, జిల్లా నాయకులు వెంకటేష్, సుజాత తదితరులు పాల్గొని ఆయన భౌతిక్కాయ పై పార్టీ జెండాను కప్పి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం. వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని పార్టీ క్రమశిక్షణతో నిబద్ధతగా పనిచేస్తూ పార్టీ నిర్ణయాలను అమలు జరపటం తో పాటు పార్టీ అభివృద్ధికి ప్రాంతంలో ఎంతో కృషి చేశారని వారి ఆశయ సిద్ధి కోసం కృషి చేస్తారని వారు తెలిపారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిరుపలింగం పాటలు పాడుతూ నివాళులు అర్పించడం జరిగింది. ప్రజల కోసం పరితపించే వ్యక్తి తమ కుటుంబ సమస్యల కన్నా ప్రజా సమస్యలే భావిస్తూ పనిచేసే నిబద్ధత కలిగిన కార్యకర్తను పార్టీ కోల్పోయిందని జిల్లా కార్యదర్శి రమేష్ బాబు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**గొల్లపల్లి నవంబర్ 15 తెలంగాణ పత్రిక**



గొల్లపల్లి మండలం లోని రాపల్లె, మరియు పెగడపల్లి మండలం లోని కొండయ్య పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యక్షంగా సందర్శించి, కొనుగోలు కేంద్రాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్య బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, నిష్పాక్షికంగా కొనుగోలు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.అలాగే కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వల్లో ఆలస్యం లేకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలని,వాహనాల రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతులు సౌకర్యంగా, సమస్యలేమీ లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునే విధంగా ప్రతి కేంద్రంలో అవసరమైన సిబ్బంది, తూకం పరికరాలు, టైంలైన్స్‌ను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సందర్భనలో డి ఎస్ వో జితేందర్ రెడ్డి, డి సి వో మనోజ్ కుమార్, గొల్లపల్లి మండల తహసీల్దార్లు ఎండి అబ్దుల్ మజీద్, ఆనంద్, నాయబ్ తహసిల్దార్ సుమన్,మార్కెట్ కార్యదర్శి వరలక్ష్మి, ఆర్ఐలు,జీవన్ అనూష, డి ఈ ఓ సురేందర్, వ్యవసాయాధికారులు మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడి నృత్యాలయా గురువు సత్యవతి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహా గణపతిమ్, కృష్ణ శబ్దం, కొలువైతివా , దశావతరాలు, అదిగో అల్లదిగో, శివాష్టకం, జతిస్వరం, శివస్తుతి, ముద్దుగారే యశోద, జగదానంద కారక అంశాలను రిషిక, లహరిక, వల్లి, అనన్య, సమన్విత, వైష్ణవి, ఆశ్రిత, హారిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్

**నెట్‌వర్క్‌పై ఆరా తీసిన సీసీఎస్ పోలీసులు..**
**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 15:**



ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. విదేశాల నుంచి హైదరాబాద్ వస్తుండగా విమానాశ్రయంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. రవి గతంలోనే సీసీఎస్ పోలీసులకు, సినీ పరిశ్రమకు ఛాలెంజ్ విసురుతూ, తనపై చర్యలు తీసుకుంటే అందరి జీవితాలు బట్టబయలు చేస్తా అని బెదిరింపులకు దిగినట్లు పోలీసులు వెల్లడించారు.తన వెబ్‌సైట్‌పై దాడి చేస్తే, పరిశ్రమతో పాటు పోలీసుల వ్యక్తిగత వివరాలను బయట పెడతానని కూడా ఇమ్మడి రవి బ్లాక్‌మెయిల్ చేసినట్టు సమాచారం.గత 6 నెలలుగాఇమ్మడి రవిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు నిర్వహిస్తున్నాయి. చివరకు అతని ప్రయాణ సమాచారం ఆధారంగా సీసీఎస్ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.పైరసీ ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు రవి దాదాపు రూ. 3,000 కోట్ల నష్టం కలిగించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు కొత్తగా విడుదలైన సినిమాలను కొన్ని గంటల్లోనే హెచ్ డి ప్రింట్‌గా పైరసీ చేసి ఐబొమ్మలో అప్‌లోడ్ చేస్తున్న ప్రధాన వ్యక్తి ఇమ్మడి రవేనని సీసీఎస్ పోలీసులు పేర్కొన్నారు..

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ**
**వేములవాడ, నవంబర్,15, తెలంగాణ పత్రిక.**



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 07 లక్షల విలువ గల,రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 03 లక్షల 48 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు...మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా



ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# “ఆర్ఎంపీ, పిఎంపీలకు మద్దతుగా కొడకండ్ల బంద్”

**–స్వచ్ఛందంగా ప్రజల శాంతియుత బైక్ ర్యాలీ.**
**కొడకండ్ల తెలంగాణ పత్రిక నవంబర్ 15 )**



జనగామ జిల్లా కొడకండ్ల: మండలకేంద్రంలో ఆర్ఎంపి నర్సింహరాజుకు చెందిన మాతృశ్రీ ప్రథమ చికిత్సాలయంను జనగాం డీఎంహెచ్ వో మల్లికార్జున్ రావు సీజ్ చేశారు . దాన్ని నిరసిస్తూ ఆయనకు ,గ్రామీణవైద్యులకు మద్దతుగా వందలాదిమంది కొడకండ్ల గ్రామస్థులు మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛందంగా దుకాణాలు మూసి , పట్టణబంద్ నిర్వహించారు. అనంతరం తెలంగాణతల్లి విగ్రహం నుండి బస్టాండ్ చౌరస్తా మీదుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు శాంతియుతంగా పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు లేక వరంగల్, హైదరాబాద్ కు వెళ్ళేంతవరకైనా కనీసం ప్రథమ చికిత్స అందిస్తున్న వారిపై అక్రమంగా కేసులు పెట్టడం, క్లినిక్ లు సీజ్ చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ వైద్యులు, వైద్యసిబ్బందిని ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంచడం లేదన్నారు. అలా ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉంచడం చేత కానప్పుడు నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యాన్ని అందిస్తున్న వారిపై ఐఎంఏ దాడులు చేయడం సరికాదన్నారు. గ్రామీణ వైద్యులపై, ఐఎంఏ దాడులు వెంటనే ఆపాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తామని, ఆర్ఎంపి , పీఎంపీలకు పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతూ హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా వందలాది మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# 136 నెహ్రూ జయంతి సందర్భంగా టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి ఘనంగా చిల్డ్రన్స్ డే ఉత్సవాలు

**సంగారెడ్డి నవంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**





సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి ఇంటి వద్ద చిల్డ్రన్స్ డే సందర్భంగా అలాగే చాచా నెహ్రూ136 జయంతి సందర్భంగా ఉత్సవాలు జరగడం ఆనందకరంగా ఉంది. చిన్నపిల్లలు వేషాధారణలతో వివిధ రకాల నాయకుల వేషాలతో మరియు ఇందిరా గాంధీ ,నెహ్రూ రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, మహాత్మా గాంధీ, రాహుల్ గాంధీ, వంటి వారి కుటుంబ నాయకుల వేషాధారణలో సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ మరియు డాన్సులు చేస్తూ పిల్లలు అందర్నీ ఆశ్చర్యపరిచారు. సంగారెడ్డి పట్టణంలోని ఇంత పెద్ద చిల్డ్రన్స్ డే చేయడం ఇది మొదటిసారి అని తెలుసుకోవచ్చు. ఇలాంటి అప్పుడు పెద్ద చిన్న తేడా లేకుండా అందరూ వచ్చి పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను తొలగించారు. మంచి వేషాధారణలో, పాటలు పాడుతూ డాన్సులు అలాగే చేస్తూ వారికి నమ్మదగినటువంటి వేషాదరణలు వేసి సేమ్ టు సేమ్ జరిగినటువంటి చిల్డ్రన్స్ డే ఉత్సవాల్లో భాగంగా, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మరియు టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం ఇది మొదటిసారి అని వారు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ. నెహ్రూ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని ఇలాంటి అప్పుడు అందరూ చిల్డ్రన్స్ డే ని జరుపుకోవడం మంచిదని జగ్గారెడ్డి తెలిపారు. ప్రతి విషయంలోనూ దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించినటువంటి కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని ఆయన కూడా రాబోయే తరానికి ప్రధానమంత్రి అయి ఇతరులకు సహాయ అధికారిగా దేశానికి ఆదర్శంగా నిలుస్తారని ఆయన చెప్పడం జరిగినది. అలాగే పిల్లల్లో కూడా నైపుణ్యత పెంచుకొని అందరూ మంచి చదువులు చదువుకొని లేదా రాజకీయాల వైపు మళ్లీ మంచి అనుభవమైన కుటుంబం అయినటువంటి ఇందిరాగాంధీ లాంటి మనుషులు రాజీవ్ గాంధీ లాంటి యువత ముందు తరాలకు బాగుపడేలా ఉండాలని ఆయన తెలిపారు. చదువుతున్నటువంటి చిన్న చిన్న విద్యార్థులకు కూడా సంగారెడ్డిలో మంచి కళాశాలలు ఉన్నాయి కాబట్టి మంచి స్కూళ్లు ఉన్నాయి అందరూ మంచిగా చదువుకొని దేశ భవిష్యత్తుకు తోడ్పడే విధంగా చదువుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు అందరికీ (సైకిళ్ల పంపిణీ చేస్తానని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు) ఇలాంటప్పుడు విద్యార్థులందరూ సంతోషపడి జగ్గారెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి, సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి అని మాస్ అంటూ విద్యార్థులు గంటపదంగా నినాదాలు చేశారు. ప్రతి పౌరుడు లో యువ లక్షణాలు పెంచుకొని ముందుకెళ్లే విధంగా ఉండాలి కానీ వెనకడుగు వేయరాదని ఆయన తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు రాదని నేను కూడా పేదవారికి సాయం చేస్తుంటానని గతంలో నేను కూడా పేదవాడినేనని ఆయన గుర్తు చేసుకున్నారు. అన్ని మర్చిపోయి రాజకీయాల్లో రాణించడం విశేషమని ఆయన విద్యార్థులకు తెలపడం జరిగినది.

# ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

**అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 తెలంగాణ పత్రిక**





ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు ఇదే కాకుండా ఇటీవల కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం న్యూ విజయపురి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం, కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు పనులు సైతం ప్రారంభం అయ్యాయి ఈ పనులను పరమేశ్వర్ రెడ్డి పరిశీలించి ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను, మంచి నీటి పైపు లైన్ల నిర్మాణాలను చేస్తున్నట్టుగా చెప్పారు ఈ కార్యక్రమంలో తెల్కల మోహన్ రెడ్డి,న్యూ విజయ్ పూరి కాలనీ అధ్యక్షులు లేల్లాల వెంకటేష్,పబ్బు నర్సింహా, లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,పి వి పాపయ్య, పెద్దోళ్ల నాగి రెడ్డి, రాసా శంకరయ్య, శియావన్నరాయణ, పూస సత్తయ్య, భాస్కర్, దానయ్య, కురమా నర్సింహా, సి ఎహె వెంకటేశ్వర్ రావు,అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్,ఈగ రాజేష్, కుశంగళ సతీష్,కాసోజు సతీష్,సి ఎహె పద్మ సుమిత్ర సావిత్రి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

**అధికారులు పర్యవేక్షణ**





**వేములవాడ, నవంబర్,15, తెలంగాణ పత్రిక.**

వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా భారీగా భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు.ఆలయ ఈవో రమాదేవి, పట్టణ సీఐ వీర ప్రసాద్ కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కోడె క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, లడ్డు కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు.పర్యవేక్షణ కార్యక్రమంలో ఎస్సై ఎల్లా గౌడ్, డి.ఈ. రఘునందన్, ఏ.ఈ.ఓ శ్రావణ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ బస్సు ప్రచార జాతకు తరలి వెళ్లిన కోటగిరి సిపిఐ నాయకులు.

**మండల నాయకుడు నల్ల గంగాధర్ ఆధ్వర్యంలో....**
**కోటగిరి. తెలంగాణ పత్రిక నవంబర్ 15.**



కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల భాగంగా శనివారం బాసర నుండి నవీపేట్ మీదగా నిజాంబాద్ కు బస్సు ప్రచార జాత చేరుకోవడం జరుగుతుందన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో బహిరంగ సభకు తరలిరావాలని ఈ ప్రచార జాతతో తెలియజేయడానికి వస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకుల బృందం రావడం జరుగుతుందని తెలిపారు. నిజామాబాదులో జాతతోపాటు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతకు కోటగిరి సిపిఐ నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్ల గంగాధర్ జి రాజు కొత్తపల్లి హనుమన్లు ప్రసాద్ వీరేశం గుడాల రాములు సాయిలు శంకర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!

**–పరిశోధన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో**
**మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 తెలంగాణ పత్రిక**



తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతికి నమూనా అని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక శాస్త్ర విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 30 మంది (దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన) పరిశోధన విద్యార్థులు, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పరిశోధన విద్యార్థులతో జరిగిన “స్టూడెంట్స్ విత్ మేయర్” ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పార్కులు, తడి, పొడి చెత్త సేకరణ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు, వైకుంటధామం, కోవిడ్ సెంటర్ నిర్వహణ, వార్డు ఆఫీసర్స్ వ్యవస్థ, సెట్విన్ బ్రాంచ్ ఏర్పాటు, విద్యావాలంటీర్ల నియామకంతో పాటు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, వాటి వలన ప్రజలకు కలుగుతున్న మేలును మాజీ మేయర్ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధన విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మాజీ మేయర్ సమాధానాలు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పం ఉంటే ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయొచ్చన్నారు.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైకుంఠదామంను వీక్షించి, అందులో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థుల పీల్డ్ విజిట్, ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ ఉషా, డా. సుదర్శన్, వివిధ రాష్టాలకు/విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి విద్యార్థులు కలగకుండా చూడాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి , నవంబర్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు, మార్కెటింగ్ అధికారి రమ్య శనివారం మద్నూర్ సీసీఐ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె రైతులతో మాట్లాడి వారి పరిస్థితులను, సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ప్రస్తుతం స్లాట్ బుకింగ్ కు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓలు రైతుల తరపున స్లాట్ బుకింగ్ చేస్తుండడంతో, ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నదని వెల్లడించారు. అదేవిధంగా, రైతులు ప్రొద్దునే ఏఎంసికి వచ్చినా కూడా మార్కెటింగ్ శాఖ సిబ్బంది వెంటనే స్లాట్ బుక్ చేసి, అదే రోజు పత్తి అమ్ముకునే అవకాశం కల్పిస్తున్నారని రైతులు



తెలియజేశారు.

**ఈ రోజు నుండి కొత్తగా అమల్లోకి వచ్చిన ముఖ్యమైన అంశం:**

వ్యవసాయ శాఖ ద్వారా 7 క్వింటాళ్ల కు పైగా దిగుబడి వచ్చిన రైతులు తమ సంబంధిత ఏ ఈ ఓలను సంప్రదిస్తే,వారు క్రాప్ బుకింగ్ లో డేటా నమోదు చేసి వెంటనే సర్టిఫికెట్ ను జెనరేట్ చేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్ నేరుగా సాఫ్ట్‌వేర్ కు పంపబడుతుందని దీని ద్వారా రైతులు తమ ఎకరానికి వచ్చిన అసలు దిగుబడి మేరకు పత్తిని అమ్ముకునే అవకాశం పొందుతారన్నారు. మార్కెటింగ్ అధికారి దీనిని రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మార్కెటింగ్ శాఖ కపాస్ కిసాన్ యాప్ గురించి వీడియో రూపొందించి వ్యవసాయ శాఖకు అందించింది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు ఈ యాప్ వినియోగం, ప్రయోజనాల పై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు రాబోయే రోజుల్లో మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాఖ కలిసి రైతులకు నేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఇందుకోసం పూర్తి షెడ్యూల్ కూడా సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు .

# శ్రమశక్తి నీతి–2025 కార్మిక వ్యతిరేకం : సిఐటియు

**పటాన్‌చెరు నియోజకవర్గం నవంబర్ 15 తెలంగాణ పత్రిక**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన శ్రమశక్తి నీతి–2025 పూర్తిగా కార్మికుల హక్కులకు, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, పి.పాండురంగారెడ్డి ఆక్షేపించారు. శనివారం పటాన్‌చెరు శ్రామిక భవన్‌లో నీయాఫ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో వారు మాట్లాడారు. కరోనా సమయంలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను మోపడానికి కేంద్రం ప్రయత్నించిందని, దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఉద్యమాలు, సమ్మెల వల్ల వెనక్కు తగ్గాల్సి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు



వాటిని మరోసారి దొడ్డిదారిన అమలు చేసేందుకు శ్రమశక్తి నీతి–2025 పేరుతో కొత్త లేబర్ పాలసీని తీసుకొస్తోందని మండిపడ్డారు. ఈ పాలసీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికేనని, కార్మికుల హక్కులను కోల్పోయేలా చేస్తోందని ఆరోపించారు. శ్రమశక్తి నీతి –2025 పై చర్చించకుండా అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. కార్మికులకు అవగాహన కల్పించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రమశక్తి నీతి–2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇందుకు సంబంధించిన అంశాలపై ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను అత్యవసరంగా సమావేశపరచాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, నాయకులు మూర్తి, గణపతి, మహేష్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ హై స్కూల్‌లో పర్యవేక్షణ

**బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత తో కలిసి సందర్శించిన తుంగతుర్తి రవి.**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 తెలంగాణ పత్రిక**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ హై స్కూల్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్‌లోని మౌలిక సదుపాయాలు, తరగతి గదుల శుభ్రత, తాగునీటి సదుపాయం వంటి అంశాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అందించబడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల పరిస్థితులపై



సమగ్రంగా విచారణ చేసి సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలు గురించి విద్యార్థుల నుండి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు అందించారు. స్కూల్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను



మెరుగుపరచడం, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచనలు చేసిన కమిషన్ సభ్యురాలు సరిత ఈ కార్యక్రమం లో ఎంఈఓ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అంజమ్మ,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి





**సహకార సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం**
**ధాన్యం సేకరణ డ్రై షెడ్లకు భూమి పూజ**
**పరకాల ఎమ్మెల్యే రేవూరి**

**ఆత్మకూరు: నవంబర్ 15, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట శనివారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ కు భూమి పూజ,ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయమునకు భూమి పూజ చేశారు. అలాగే పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా శనివారంపిఎసిఎస్ పెంచికలపేట నూతన భవనం ప్రారంభోత్సవం జరిగింది. నీరుకుళ్ళ లో టీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. ఇదే పూర్తిగా తీసుకొని డ్వాక్రా గ్రూపులను చేయించి ప్రోత్సహించి, మహిళా బ్యాంకులు, మహిళా సాధికార లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, సకాలంలో పెంచికలపేట పిఎసిఎస్ భవనాన్ని పూర్తిచేసి, రైతులకు ఉపయోగపడేలా కృషి చేసినందుకు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధిలో రాజకీయాల్లో వద్దు అని, పనిచేసే వారికి రాజకీయాలకతీతంగా ప్రోత్సహిస్తాను అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ బిరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ సర్పంచులు, పర్వతగిరి రాజు, అర్షం బలరాం, కంచ రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

**రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 15 తెలంగాణ పత్రిక.**



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను శనివారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. మునిసిపల్ నిధుల నుండి రూ. 10 లక్షలు రూపాయలతో పాఠశాల విద్యార్థినుల కోసం అత్యాధునిక పింక్ టాయిలెట్స్ నిర్మాణం,సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్ రూ. 10 లక్షలు రూపాయలతో వసిరం వినీల వెంచర్స్ వారి సౌజన్యంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. సందర్భంగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ అభివృద్ధి పనులు పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాన్ని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, స్థానిక నాయకులు విద్యార్థినిలు ఉన్నారు....

## మానవతా దృక్పథంతో రోడ్డు భద్రతకు అల్లం బాలకిషోర్ రెడ్డి ముందడుగు..

**పరకాల నవంబర్ 15 తెలంగాణపత్రిక**



మనుగొండ రాంపురం గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి వెంట ఉన్న మూల మలుపుల వద్ద పరిస్థితి తెలుసుకొని ప్రజల భద్రత దృష్ట్యా, ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా స్వంత నిధులతోనే జెసిబి, డోజర్ సహాయంతో ఆ ప్రమాదకర మూలమలుపుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలు, గుబురుగా పెరిగిన చెట్లు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ చర్య ఫలితంగా ఆ ప్రాంతాలలో మరింత విస్తృతంగా, స్పష్టంగా మారి రోడ్డు ప్రమాదాల అవకాశాలు తగ్గనున్నాయి.సామాన్య ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిగత నిధులతో ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం నిజంగా ప్రశంసనీయం.ఈ కార్యక్రమంలో కందికొండ రాజ్ కుమార్, చాపర్తి కనకయ్య, అల్లం కస్పారెడ్డి, ఏంబాడీ పరమేష్, గాడుదుల బొంద్యాలు, తోట కమలాకర్, కాయిత అశోక్, దేవ నాగరాజు, ఓదెల ప్రశాంత్, ఉప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. అల్లం బాలకిశోర్ రెడ్డి యువ సేన.

## ఘనంగా బాలాజీ సీతారాం మిఠాయి బండార్ ప్రారంభోత్సవం

**–ముఖ్య అతిథిలుగా పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక ):**

హయత్ నగర్ కుంట్లోర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినా బాలాజీ సీతారాం మిఠాయి బండార్ ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతాల్లో నాణ్యమైన,శుద్ధమైన స్వీట్లు అందించే దుకాణాలు పెరగడం చాలా సంతోషకరమైన విషయం అని,వ్యాపారవేత్తలు శుభ్రత,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.అలాగే చిన్నతరహా వ్యాపారాలను ప్రోత్సహించడం స్థానిక అభివృద్ధికి దోహదం చేస్తుందనీ,యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమ లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,హయత్ నగర్ డివిజన్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,జీబ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఉపాధి అధికారిగా మేకా కిరణ్ కుమార్



**కామారెడ్డి ,నవంబర్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను నూతనంగా నియామకమైన జిల్లా ఉపాధి అధికారి మేక కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందించిన ఉపాధి అధికారి కిరణ్ కుమార్ ఇటీవలే గ్రూప్–1 లో నియమితులైన కిరణ్ కుమార్ ఉపాధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## టిఆర్టిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల నవంబర్ 15.తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) సమావేశాలు శుక్రవారం జరిగాయి. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడిగా తరిగొప్పుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా అశోక్ కుమార్, జిల్లా కౌన్సిలర్గా శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యారంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మండల ఉపాధ్యాయుల ఐక్యతను పెంపొందించి, విద్యాభివృద్ధికి శ్రద్ధచేస్తామని హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , నవంబర్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాసుల్తాన్ నగర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శనివారం ఎల్లారెడ్డి మండలం సుల్తాన్ నగర్ పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణా పనులను కలెక్టర్ పరిశీలించారు. అందులో భాగంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు సకాలం లో బిల్లులు వస్తున్నాయా లేదా ఇంటి నిర్మాణం ఖర్చులు ఇసుక లభ్యత ఇతరత్ర విషయాలు కూడా అడిగి తెలుసుకున్నారు.

## సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న భూ కబ్జాదారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోండి .ఉమా మహేష్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 తెలంగాణ పత్రిక

మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. దండు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి దామోదర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమా మహేష్ %ü% జి దామోదర్ రెడ్డి లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల వారోత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మరియు నవంబర్ 20 నాడు సిపిఐ పార్టీ ప్రచార జాత మేడిపల్లి చౌరస్తాలో సాయంత్రం 4,గం మీటింగ్ కు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్న కబ్జాదారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు తీసుకోవాలని అన్నారు. జంట కార్పొరేషన్ లో ఎక్కడ చూసిన పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాల్లో దర్శనమిస్తున్నాయని వీటిని కార్పొరేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ మాధవి, నాగరాజు, కె ప్రమీల, కె.మహాలక్ష్మి, రమాతార, అనిత,ఎండి అన్వర్, భూతం ఐలయ్య, కొమురయ్య, బాపురాజు, డి.మధార్, రచ్చ శ్యామ్, కనకయ్య, బి నరేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ు

## దారూర్ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 15(తెలంగాణ పత్రిక)

దారూర్ జాతర ఉత్సవాల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు జరిపినారు,ఈ ఉత్సవాలలో రాజశేఖర్, వై.తరుణ్,యం. జైపాల్, శామయ్య,బి.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అధికారులు, ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల గుండెల్లో గుబ గుబ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్టార్ కార్యాలయాలపై,ఇండ్లపై తెలంగాణ ఏసీబీ దాడులు
దాడుల్లో పాల్గొన్న 23 బృందాలు
13 మంది సబ్ రిజిస్టార్ ల ఇళ్లలో కూడా సోదాలు
ఇళ్ల నుండి నగదు, నగలు మరియు ఆస్తి పత్రాలను స్వాధీనం
తనిఖీలో,లెక్కల్లో చూపని రూ.2,51,990/-స్వాధీనం

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): నవంబర్ 15







తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో తెలంగాణ ఏసిబి అధికారులు నవంబర్ 14న ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. మొత్తం 23 బృందాలు గండిపేట, శేరిలింగంపల్లి, మేడ్చల్, నిజామాబాద్ టౌన్, జహీరాబాద్, మిర్యాలగూడ, వనపర్తి, మంచిర్యాల, పెదపల్లి, భూపాలపల్లి మరియు వైరాలోని ఎస్ ఆర్ ఓ కార్యాలయాల్లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. తనిఖీలో, లెక్కల్లో చూపని రూ.2,51,990/- మొత్తాన్ని కార్యాలయాల నుండి స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఈ కార్యాలయాల్లో ఇతర అవకతవకలు ఏసీబీ అధికారులకు కనిపించాయి. దాదాపు 289 రిజిస్టర్డ్ పత్రాలు కూడా కనుగొనబడ్డాయి వాటిని సంబంధిత అధికారులకు అందజేయలేదు. దాదాపు 19 మంది ప్రైవేట్ వ్యక్తులు మరియు 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కూడా ఎటువంటి అనుమతి లేకుండా ఎస్ ఆర్ ఓ (సబ్ రిజిస్టార్) కార్యాలయాల్లో పనులు చేయించుకుంటూ రావడం పోవడం గుర్తించారు. అనేక సిసి టీవీ కెమెరాలు పనిచేయడం లేదు.ఈ అక్రమాలను ఏసిబీ తీవ్రంగా పరిగణిస్తోంది మరియు తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక పంపనుంది.ఏసిబీ బృందాలు 13 మంది సబ్ రిజిస్టార్ ల ఇళ్లలో కూడా సోదాలు నిర్వహించి, వారి ఇళ్ల నుండి నగదు, నగలు మరియు ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి, ఇవి పరిశీలనలో ఉన్నాయని ఏసీబీ అధికారులు ప్రకటన విడుదల చేశారు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసిబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ను అంటే 1064ను సంప్రదించాలని కోరారు. ఏసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు వాట్సాప్ (9440446106),ఫేస్బుక్ (తెలంగాణ ఏసీబీ) ఎక్స్/గతంలో ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించవచ్చు. బాధితుడు/ఫిర్యాదుదారుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## నర్కుడ ప్రభుత్వ పాఠశాల ముందు రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 15, తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో ఉన్నత ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న రహదారిపై గోతులు ఏర్పడ్డాయి. వర్షాలకు అవి కాస్త పెద్దవిగా కావడంతో వాహనదారులు స్కూల్ గేటు ముందు ఉన్న గుంతలను తప్పించబోయి విద్యార్థులకు ఢీకొనే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి వెంటనే పాఠశాల ముందు ఉన్న గుంతలను పూడ్చివేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. నర్కుడ గ్రామ ప్రధాన రహదారిపై అనేక గోతులు ఉన్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. గ్రామానికి చెందిన మండల స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు ఉన్నప్పటికీ గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రంగా అసంతృప్తిని వ్యక్తపరిచారు. స్కూల్ విద్యార్థులకు ప్రమాదం జరగకముందే వెంటనే ప్రభుత్వ పాఠశాల ముందు ఏర్పడిన గోతులను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అదనపు తరగతి గదులు,వంటశాల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయాంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 15 (తెలంగాణ పత్రిక):-

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో రూ/-60 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన అదనపు తరగతి గదులు,వంటశాల పనులకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే సిబ్బందితో మాట్లాడి పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వసతులు కల్పనకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్మోహన్ గౌడ్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,డైరెక్టర్ సుబ్బురు మల్లిక,మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకోసమే ఈ పోరాటం

-మాజీ మంత్రి హరీష్ రావు లక్ష్యంగా అన్ని ప్రదాన పార్టీలపై ప్రత్యక్ష ఆరోపణలు
-మెదక్ జిల్లా అంటే ఎంతో అభివృద్ధిలో తాను ఊహించుకున్నట్టుగా లేదని
-జాగృతి అధ్యక్షురాలు కవిత

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15 తెలంగాణ పత్రిక



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రజాసమస్యల కొరకై రాష్ట్ర వ్యాప్తంగ చేపట్టిన జాగృతి జనము బాట మెదక్ జిల్లా పర్యటన రెండు రోజులు మొదటి రోజు నర్సాపూర్ నియోజకవర్గం రెండో రోజు మెదక్ నియోజకవర్గం లో పర్యటన ముగించుకోని మెదక్ పట్టణం లోని ఒక ఫంక్షన్ హాల్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.నర్సాపూర్ నియోజక వర్గంలో చిప్పల్తుర్తి రెడ్డిపల్లి యాబయ్యారు మాంధి రైతులకు సంబంధంచిన యాబయ్యితోమ్మిడి ఎకరాల భూమి రిజినల్ రింగ్ రోడ్ స్థల సేకరన లో బాగాంగా భూములు కోల్పోతున్నారని రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారని అదే క్రమంలో ఉన్న మాజీ మంత్రికి సంబందించిన నాలుగు వందన ఏకరాల ఫైవ్ స్టార్ రిసార్ట్ కొరకు రిజినల్ రింగ్ రోడ్ రూట్ మార్చరని గంగుల కమలాకర్ కి సంబందించిన పదిహేను ఏకరాల బూమిలో కెమికల్ ఫ్యాక్టరీ పెట్టుకోవడానికీ ప్రయత్నంమానుకున్నారనీ థెలిపా మాజీ మంత్రి హరిశరావు బారిపరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పటి నుండి ఘనాపూర్ ఆయకట్టు ఎత్తు పెంచకుండా ఏమి చేసారని అమే ప్రశ్నించారు.హరీష్రావు

బారినీటిపారూదలశాఖమంత్రి గా ఉండి లక్షల కోట్లూ దుర్వినియోగం చేశారని చెప్పారు.

ప్రశ్నలు దాటావేత:

ప్రెస్ మీట్ ముగించేముందార విలేకరులు అడిగిన కొన్నని ప్రశ్నలు మీరు బా రా సా లో ఉన్నాపుడు ఈ సమాస్యలు గుర్తురాలేవా అని అడిగిన ప్రశ్న మరి కొన్ని కారణాలతో ఆరినెలలు కుటుంబానికి దూరమైన విషయాన్ని ప్రస్థవించినప్పుడు మరియు తానూ నిజాయతీ పరురాలు అనే చెప్పే క్రమంలో మీ మీధ ఉన్నా సిబిఐ ఈ డి కేసులో క్లీన్ చిట్ రాలేదు అన్నప్పుడు ఆ విషయాలు ఇప్పుడు తీయొద్దు అని తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రశ్నను దాటవేశారు.

## ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15 తెలంగాణ పత్రిక



భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి దాయకం అన్నారు.బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.